## పౌర్ణమి సందర్బంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు

బద్వేల్,డిసెంబర్ 15,ప్రభాత వార్త :



పౌర్ణమి సందర్బంగా మండలంలోని గౌరీ శంకర్ నగర్‌లో వెలిసిన శ్రీ రామా స హిత సత్యనారాయణ స్వామి వారి ఆల యంలో ఆదివారం సామూహిక సత్యనారా యణ స్వామి వ్రతాలను నార్వహించారు. బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చెప్పలి వెం కటేశ్వర్లు ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కా ర్యక్రమమంలో పలువురు పాల్గొని పూజాది కార్యక్రమాలను నిర్వహించారు బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ఆద్వర్యంలో ప్రసాదాలను మరియు అల్పాహార విందులను తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్బంగా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చెప్పలి వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతి పౌర్ణమికి సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతాలను ఆలయ కమిటీ నిర్వహిస్తుందని, వ్యక్తిగతంగా స్వామి వారి వ్రతం పలు వ్యయ, ప్రయాసలతో కూడిన అంశం కాబట్టి ప్రజలందరూ ఈ సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొని స్వామి వారి కరుణా కటాక్షాలను పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంమలో సింగంపల్లె శివయ్య, పవన్ కు మార్, రమేష్, సత్యనారాయణ, ఆదినారాయణ, పలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 16 డిసెంబర్ 2024


## ఘనంగా మోడరన్ పాఠశాల 26వ వార్షికోత్సవం

రామసముద్రం, డిసెంబర్ 15 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో ఉన్న మోడరన్ పాఠశాలలో అంగరంగ వైభవంగా 26వ వార్షికోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. మోడరన్ పాఠశాల ప్రిన్సిపాల్ ఉష మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడికలతో మెలగాలని రాబోయే రోజుల్లో విద్య అభ్యసించి మండలానికి జిల్లాకి మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. ఈ వార్సి కోత్స వంకు ఎస్ఐ వెంకటసుబ్బయ్య, వేణు, ఉష, పీసి సురేంద్రయాదవ్, బాలాజి తదితరులు పాల్గొన్నారు.




# కూరగాయల మార్కెట్ తరలింపుపై మౌనమేల ?

: గత పాలకవర్గంలో కుంటలో తరలింపునకు లక్షల ఖర్చు

: ట్రాఫిక్‌కు పూర్తి అంతరాయంగా మారిన మార్కెట్

: మార్కెట్ స్థలం మాదేనని కోర్టుకు వెళ్లిన ప్రజాప్రతినిధి

: నిర్లక్ష్యం వహిస్తున్న మున్సిపల్ అధికారులు



బద్వేలు, డిసెంబర్ 15 ప్రభాతవార్త :

రోజురోజుకు బద్వేలు పట్టణం విస్తరించి జనాభా పెరిగిపోతున్న నేపథ్యంలో ఇంకా ఇరుకైన వాతావ రణంలోనే పట్టణం ఉండాలని అధికారులు కోరుకుంటున్నారు. మొదటగా చిన్న పట్టణంగా ఉన్న బద్వేలు లో నాలుగురోడ్ల కూడలిలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేశారు. నేడు పూర్తిగా పట్టణం విస్తరించి జనాలు పెరిగి వాహనాల రద్దీ ఎక్కువైన ఇలాంటి సమయంలో మార్కెట్ నాలుగురోడ్ల కూడలిలోనే ఉం డడం వలన ట్రాఫిక్‌కు పూర్తిగా అంతరాయం కలుగుతుందని ప్రజలు అధికారుల తీరుపై మండిపడు తున్నారు. మార్కెట్ తరలింపునకు గతంలో సీమాంక్ ఆసుపత్రి పక్కన ఉన్న కుంట స్థలంలో మునిసి పాలిటీ ప్రత్యేక నిధుల ద్వారా లక్షలు ఖర్చుపెట్టి ఏర్పాటు చేశారు. మొదటగా స్థలాన్ని చదునుచేసి అక్కడే షెడ్లు ఏర్పాటుచేసి మార్కెట్‌ను కుంటలోకి తరలించడం వలన ప్రజలకు అందుబాటులో ఉంటుందని, నాలుగురోడ్ల కూడలిలో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోతుందని అప్పటి పాలకవర్గం , మున్సిపల్ అధికారులు భావించి లక్షలు ఖర్చుపెట్టారు. పాలకవర్గం మారిన తర్వాత మార్కెట్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇదిలా ఉంటే మార్కెట్ స్థలం తమదని ప్రభుత్వ పాఠశాల తరపున కోర్టుకు వెళ్లారు. ఈ స్థలం పాఠశాలకు సంబంధించినదని , ఒకప్పుడు ఇక్కడ పిల్లలు ఆటస్థలంగా ఆడుకునేవారని, అయితే రానురాను ఆటస్థలాల వస్తువులు శిథిలావస్తకు చేరడంతో పట్టణం చిన్నదిగా ఉండడం వలన కూరగాయల మార్కెట్ ప్రజలకు అనువైన ప్రదేశంగా భావించి ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పుడు మున్సిపాలిటీ మాది అని అనడం పొరపాటని, ఇక్కడినుంచి ఖాళీచేయాలని ఒకపక్క ప్రభుత్వ పాఠశాల తరపున కోర్టుకు వెళ్లిన విషయం తెలిసిందే. అయితే పట్టణ జనాభా 90వేలకు పెరిగిన నేపథ్యంలో వాహనాలు లక్షలలో పెర గడంతో రోడ్లు విస్తరణ లేకపోవడం వలన కూరగాయల మార్కెట్ నడిరోడ్డున ఉండడం వలన ట్రాఫిక్‌కు పూర్తిగా అంతరాయం కలుగుతోంది. ఉదయం, సాయంత్రం ఈ రోడ్డున వెళ్లాలంటేనే వాహనదారులు భ యపడే పరిస్థితి ఏర్పడుతోంది. ఇక అంబులెన్స్ వచ్చినా పక్కకు జరిగే పరిస్థితి కనపడడం లేదు. మా ర్కెట్ అక్కడే ఉండడం, బయటకూడా తోపుడుబండ్లు పెట్టడం, వాటిపక్కన ద్విచక్రవాహనాలు పెట్టడం వలన ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. దీంతో ప్రజలు పడే ఇబ్బందులు అధికారులు గమనించడం లేదని మండిపడుతున్నారు. పట్టణం పెరిగిపోతున్న నేపథ్యంలో బయటనుంచి వచ్చే పెద్ద పెద్ద మాల్స్‌కూడా ఊరిచివరికి వెళుతున్నాయి. దుకాణాలు కూడా విశాలమైన స్థలంలో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఏర్పాటు చేయడం వలన పట్టణం పెరుగుతుందనే ఉద్దేశ్యంతో ముందుచూపు ఆలోచనతో వెళ్తుంటే మున్సిపల్ అధికారులు మాత్రం కూరగాయల మార్కెట్ తరలించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. నిత్యం రద్దీగా కూరగాయల మార్కెట్ ఉండడం వలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పట్టణాలలో ఎక్కడ చూసినా కూరగాయల మార్కెట్ ఊరిబయట ఉంటుంది. బద్వేలులో మాత్రం నడిబొ డ్డున ఉండి ప్రజలకు అంతరాయం కలుగుతున్నా మున్సిపల్, పోలీసు సిబ్బ ంది పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పునరాలోచించి మార్కెట్ తరలింపుపై చర్య తీసుకుంటే తప్ప ఇబ్బం దులు తప్పవని ప్రజలు అంటున్నారు.

## ప్రజల సమస్యల పరిస్కారమే ప్రభుత్వ ధ్యేయం



లక్కిరెడ్డిపల్లె,డిశంబరు 15: ప్రభాతవార్త

గత వైసిపి ప్రభుత్వంలో ప్రజల సమస్యలను గాలికి వదిలేసి విష్టాను రాజ్యంగా భూ కబ్జాలు చేశారని సమస్యలు పరిస్కార ద్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు ప్రజలు పనిచేస్తున్నా మని రాష్ట్ర యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లె రావ్. ప్రసాదురెడ్డి పేర్కొన్నారు. ఆదివారం లక్కి రెడ్డిపల్లెలో సుడిగాలి పర్యటన చేశారు. కొంతకాలంగా అనారోగ్యంగతో బాదుదుతున్న విశ్వభారతి హై స్కూల్ అధినేత కొండూరు రఘునాథరాజును కోసంపేట రెడ్డెప్పరెడ్డి కుమారుడు రోడ్డు ప్రమాదంలో గా యపడిన వ్యక్తిలను పరామర్శించారు. అనంతరంగా విలేకర్లతో మాట్లాడతూ రాష్ట్రంలో ఎక్కడ చూసిన భూ సమస్యలే ఎదురవుతున్నాయి, ముఖ్యమంత్రి నారా చంద్రాబాబదునాయుడు మంత్రులను గ్రామా లల్లో వెల్లి ప్రజల సమస్యలపై ఆరాతీయాలన్నారు. రెవిన్యూ సదస్సుల ద్వారా రైతులు, ప్రజల సమ స్యలు పరిస్కరిస్తున్నామని ఆయన అన్నారు ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు పూర్తి అయిందని ఇప్పటికే గ్రామాలల్లో సిసి రోడ్లు,మట్టి రోడ్డు,తాగునీటి సమస్యలు పరిస్కరించామని ఆయన అన్నారు. లక్కిరెడ్డిపల్లె ఏపిమోడల్ స్కూల్కు 750 మంది విద్యార్థులు పాఠశాలకు వెలుతున్నారని ఆర్టిసి బస్సు సకాలంలో నడవడంలేదని పాఠశాల చేర్మేన్మణి, విశ్వనాథ మంత్రి దృష్టికి తీసుకెల్లగా మంత్రి వెంటేనే " స్పందించి డిఎంకు పోన్సేసి విద్యార్థులను ఇబ్బందులు పెట్టకుండా ఏపి మోడల్ స్కూల్కు ఆర్టిసి బస్సు సకాలంలో నడపాలని ఆదేశించారు. ఎస్సీబీసీ వసతి గృహాలల్లో విద్యార్థులకు మంచి వసతులు కల్పిస్తున్నామని బాగ చదువుకోవాలని విద్యార్థులకు చూసించారు. వేంపల్లెరాయచోటి జాతీయ రహదారిలో చాల ఇబ్బం దులు ఎదుర్కొంటున్నామని ఈ రోడ్డు మార్గాన వెల్లాలంటే ప్రాణాలు పోయే పరిస్థితులు ఉన్నాయని ప్రజలు మంత్రి దృష్టికి తీసుకెల్లగా తొందరిలో టెండర్ పిలిసి పనులు పూర్తి చేస్తామన్నారు. లక్కిరెడ్డిపల్లె.లోని బస్టాండ్ మరమతులు చేసి కాళీగా వదిలేశారని బస్టాండ్కు బస్సుస్సులు వచ్చేటట్లు చేయాలనీ ప్రజలు కోరారు. తొందరిలో వేంపల్లె, రాయచోటి రోడ్డు పూర్తి అయినవేంటనే బస్టాండ్కు బస్సులు మల్లిస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యవనాయకుడు యనమల మదన్మోహన్, కొండూరు వెంక టరామరాజు రాజంపేట పార్లమెంటు డాక్టర్ల సెల్ ప్రధాన కార్యర్శి డాక్టర్ షఫీనాయక్, పెద్దపల్లి అరిఫుల్ల, శ్రీకాంత్, ఏ టు జెడ్ విశ్వనాథ్, రవీంద్ర యాదవ్, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్కర గడిచింది - అగ్రహారంను మరచింది

క్షణ క్షణం భయం భయం... కూలడానికి సిద్దంగా ఉన్న ఇల్లు '- కలవరాలతో కాపురాలు

రూ. 43 కోట్లు మంజూరు రూ.9కోట్లు డిపాజిట్... అలసత్వంలో అధికారులు - అవస్థల్లో గ్రామస్థులు

రాజంపేట,డిసెంబర్ 15,ప్రభాత వార్త :

అక్కర గడిస్తే తక్కిడ పోయిలో పెడతారన్న నాటి సామెత నేటి సమాజంలో నిజమని నిరూపిస్తుంది. అవస్థల్లో ఉన్న వారిని ప్రభు త్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి సమస్యలను యుద్ద ప్రాతిపదికన తీర్చాల్సిన అవసరం ఎం తైనా ఉంది. అది వారి భాధ్యత కూడా.. సాయం చేయాల్సిన అది కారులు, ప్రజా ప్రతినిధులే అవసరాల కోసం వారి ఆస్తులను తీసు కొని ఎన్నో ఆశలు కల్పించి వాటిపై నీళ్లు చల్లి అక్కర గడిస్తే తక్కెడ పొయిలో పెట్టారన్న చందంగా మంగంపేట అగ్రహారాన్ని మరచింది. వీరి నిర్లక్ష్యానికి గుట్టక్రింద గూళ్లల్లో క్షణ క్షణం భయం భయంగా కూ లడానికి సిద్దంగా ఉన్న ఇళ్లలో ఎప్పుడు ఏమి జరుగుతోందన్న కలవ రాలతో కాపురాలు చేస్తున్న ఆ గ్రామస్థుల జీవన దయనీయ పరిస్థితి చూస్తే ఎంతటి కఠినాత్ములకైనా కనికరం వేసి కళ్లలో నీరు రావా ల్సిందే అయితే బెరైటీస్ గనుల సంస్థ యాజమాన్యం వారి పట్ల చూపుతున్న కపటి ప్రేమను చూపుతుంటే వేటగాని కంటే కఠినత్వం గానే ఉన్నట్లు తెలుస్తోంది. గత రెండున్నర దశాబ్దాల కాలం బెరైటీస్ గనుల అభివృద్ధి కోసం తరతరాలుగా ఉన్న తీపి జ్ఞాపకాలు కల్గిన గ్రామాన్ని వదిలి అక్కడున్న స్థిర, చరాస్తులను కూటి నీళ్లకు కార్పో రేషన్‌కు ధారపోసి సంస్థ బాగుంటే గ్రామం అన్ని రకాల అభివృద్ధి చెందుతుందన్న ఆశలతో గ్రామస్థులు ఉంటే వారిని అంతకు వంద రెట్లు అధికారులు హామీలు గుప్పించి కోరికలు నిర్మించి కొండెత్తి మీ నెత్తిన పెడతామన్న ఆశలు రేపి అక్కడ నుంచి పునరావాసాలకు తర లించి చాలీ చాలని పరిహారాలిచ్చి వారిని నిజంగానే కొండక్రింద నివా సాలు ఏర్పటు చేసి అన్నట్లు గానే కొండనెత్తి ఆ గ్రామం నెత్తిన పెట్టి వారి జీవితాలు, క్షణ క్షణం భయం భయంగా జీవించడమే కాకుండా కొండరాళ్లు పడి అక్కడ చేపట్టే బిల్లింగ్ బ్లాస్టింగ్ ధ్వని కాలుష్యాలను వెదజల్లి ఎంతో మంది ప్రాణాలనే హరించిన ఘనత కూడా అగ్రహారం నుంచి ఆ సంస్థ అధికారులకే దక్కింది. స్థిర చరాస్థులను వదలడమే కాకుండా చివరకు పునరావాసాల్లో నిర్మించిన ఇళ్లలు కూడా శిధి లావస్థకు చేరి కూలడానికి సిద్దంగా ఉండడమే కాకుండా కొన్ని ఇళ్లు కూలి కొంతమంది ప్రాణాలను కూడా పొట్టన పెట్టుకొన్న ప్రపంచం లోనే పేరు ప్రఖ్యాతులు గాంచి ఏటా రాష్ట్రానికి వేల కోట్ల ఆదా యాన్ని తెచ్చిపెట్టే మంగంపేట అధికారుల గొప్ప ఘనతగా చెప్ప వచ్చు. ఇప్పటికే ఆ గ్రామానికి తరలించేందుకు పెద్ద పెద్ద స్థాయి కలిగిన రాష్ట్ర స్థాయి ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు అవస రం కోసం గుప్పించిన హామీలను చూస్తే కొండంత అండగా వీరున్నట్లే కనపడుతుంది గత ప్రభుత్వంలో ప్రమాధంలో ఉన్న ఈ గ్రామాన్ని తరలించేందుకు రూ.43కోట్లు మంజూరు చేసి అందులో రూ.9కోట్లు సంస్థ యాజమాన్యం జిల్లా రెవెన్యూ ఖజానాలో డిపాజిట్ చేయడం కూడా జరిగింది. అయితే వీరి పేర్లు చెప్పి మంజూరు చేయడం డిపా జిట్లు వేయడం ప్రభుత్వ సంస్థల్లోనే చెందుతుంది గానీ విరిని తరలిం చేందుకు ఏ మాత్రం ఆదిశగా చర్యలు కనపడలేదు. ప్రస్తుత పరిస్థి తుల్లో ఏటా రాష్టానికి వేల కోట్లు గడించి పెడుతుందంటే నేడు అత్యంత విలువైన ఖనిజాన్ని వెలికి తీసే ప్రధాన ఘని ప్రాంతమే అగ్రహారం గ్రామం. దీని కోసం అధికారుల హామీలు తప్ప వారిని ఆద రించిన దాఖలాలు లేవు. సంస్థ యాజమాన్య పరిస్థితి చేస్తే శాస్త్రవేత్త నిపుణుల ప్రకారం ఆ ప్రాంతంలో ఖనిజం డిపాజిట్ కేవలం రెండు, మూడు సంవత్సరాలకంటే ఎక్కువ ఉండదని కూడా తెలిపినట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే రెండు, మూడు సంవత్సరాల్లో ఘనిలో ఖనిజం ఉత్పత్తులు నిలచి పోయి ఘని మూసేసి సంస్థను ఎత్తే పరి స్థితి ఇదే సూచనలు కూడా ప్రస్తుతం మొందుగానే కన్పిస్తున్నాయి. అధికంగా ఉత్పత్తి వచ్చే విలువైన ఏ గ్రేడ్ ఖనిజం నెలకు 30 నుంచి 40 వేల టన్నుల లోపే ఉత్పత్తి అవుతుంది. గతంలో లక్ష టన్నుల వరకు వెలికి తీసే ఈ ఖనిజం నేడు 70శాతం మేర ఉత్పత్తి నిలువ



లు తగ్గాయంటే రెండు, మూడేళ్లలో మైనింగ్ మూతకు రంగం సిద్ద మైనట్లే తెలుస్తోంది. ఈ లోపు అగ్రహారం వాసులను ఆదుకోక పోతే ఇప్పటికే కాలుశ్యాన్ని మింగి పలు రోగాల భారిన పడ్డ ప్రజలు అధిక శాతం మిది మృత్యవాత పడే పరిస్థితులు కనపడుతున్నాయి. దానికి తోడు వారు కాపురాలు చేసే గనికి అత్యంత సమీపంలో ఉన్న గు ట్టక్రింద గూళ్లన్నీ బ్లాస్టింగ్ అదురులకు, వాటి ద్వారా ఇళ్లపై బడే గు ళ్లకు దెబ్బతిన్నాయి. చీకటి పడితే భయం, చినుకులు పడితే తల దాచుకునేందుకు సక్రమంగా గూళ్లు లేని ఘోరం ఇటీవల కురిసిన పెయింగల్ తుఫాన్‌కు గ్రామంలోని గూళ్లన్నీ ఎండకు వేసిన పందిళ్లు, వానకు లోగిల్లుగా మారాయి. మరికొన్నైతే కూలిపోయాయి. వేల కో ట్లకు పడగలెత్తే స్థాయికి కార్పోరేషన్ ను చేర్చిన అగ్రహారం గ్రామ స్థులు అనుక్షణం ప్రణాలు అరచేతుల్లో పెట్టుకొని జీవిస్తుంటే కనీసం వారికి పరిహారాలందించి పునరావాసాలు కల్పించి సురక్షిత ప్రాం తాలకు తరలించేందుకు కూడా కార్పోరేషన్ యాజమాన్యం కనికరం చూపలేదంటే వారిని ఎంత నమ్మించి ఉత్తుత్తి హామీలు గుప్పించి ఆక్కర గడుపుకొని ఇంత అన్యాయానికి పాల్పడ్డారంటే కార్పోరేసన్ యామాన్యం కఠినత్వం ఎంతన్నది వీరి ఘోస్టే తెలుపుతోంది.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి

రాయచోటి, డిసెంబర్ 15 ప్రభాతవార్త



రాయచోటి పట్టణం, బెతల్ కాలనీ లోని వెంకటేశ్వరస్వామి హైస్కూల్ నందు మా వెల్ఫేర్ సొసైటీ వారు నిర్వ హించిన ఉచిత మెడికల్ క్యాంపును ఆ దివారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మా వెల్ఫేర్ సొసైటీ వా రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబి రం ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామమన్నారు. ఈ ప్రాంతంలోని ప్రజలందరూ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన వైద్యం పొందాలన్నారు. మా వెల్ఫేర్ సొసైటీ వారు గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వ హించారని రాబోయే రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి పేదలకు సాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ కుటుంబం ఓడిపోయింది బీటెక్ రవి చేతిలోనే

పులివెందుల రూరల్, డిసెంబరు 15, ప్రభాతవార్త :



వైయస్ కుటుంబం ఓడిపోయింది..బీటెక్ రవి చేతిలోనే అని గుర్తుపెట్టుకోండి అని పులివెందుల ని యోజకవర్గ తెదేపా ఇంచార్జి మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి (బి.టెక్ రవి) అన్నారు. ఆదివారం ఆయన విలే కర్లతో మాట్లాడుతూ వీఆర్వోలను ఎమ్మార్వో ఆఫీస్ లో నిర్బంధించి ఎలక్షన్ జరుపుకున్నారని ఎంపీ వై. ఎస్. అవినాష్ రెడ్డి ఆరోపించడం తగదు అన్నారు. అవినాష్ రెడ్డికి దమ్ము ధైర్యం ఉంటే వేముల పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండా ఎమ్మార్వో ఆఫీస్‌ల వద్దకు వెళ్లాలి కదా.. ఎందుకు వెళ్లలేదని ఆయన ప్రశ్నించారు. రాంగోపాల్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో లింగాలలో బూత్ క్యాప్చరింగ్ జరుగుతోందని తెలిసిన వెంటనే తా ము లింగాలకు వెళ్లామని, అక్కడ తన మీద దాడి జరిగి ఉండొచ్చు అవమానం జరిగి ఉండొచ్చు అని, , అయినా ధైర్యంగా మేము వెళ్ళామని ఆయన తెలిపారు. పులివెందులలోనే పోటీ పెట్టుకోలేనప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఎలా పోటీ పెట్టగలమని ఆలోచించుకుని మీరు జగన్ రెడ్డి మాట్లాడుకుని ఎలక్షన్లు బాయి కాట్ చేశారని ఆయన అన్నారు. గతంలో వైసీపీ పరిపాలనలో అన్ని ఏకగ్రీవం చేసుకున్నారు. గతంలో సతీష్ రెడ్డి ఇన్చార్జిగా ఉన్నప్పుడు ఆయనను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. అది వాస్తవమో కాదో మీ పార్టీలోనే ఉన్నాడు కదా అడగండి అని ఆయన చెప్పారు. అవినాష్ రెడ్డి నీ ముఖం అద్దంలో చూసుకో నీకు వివేకానంద రెడ్డి ఫోటో కనిపిస్తోందని తెలిపారు. పులివెందుల రైతులు గుడ్డలూడదీసి జగన్ ముం దర నిన్ను పెట్టారని, జగన్ ఎంపీని తిడితే ప్రెస్‌స్టేషన్లో ఏదేదో మాట్లాడుతున్నారన్నారు. అవినాష్ రెడ్డి వల్లనే జగన్మోహన్ రెడ్డికి కుటుంబం దూరమైందని, తర్వాత తల్లి, చెల్లి కూడా దూరమైందని చర్చిం చుకుంటున్నారని అన్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలము అందరము కలిసి ఎంపీని దద్దమ్మను చేశా మని ఆయన చెప్పారు.రైతుల మీద ప్రేమ ఉంటే ఐదు సంవత్సరాలు రైతులకు డ్రిప్ మంజూరు కాకుండా వేధింపులకు గురి చేసారని ఆయన గుర్తు చేశారు. ప్రతి రైతు బ్యాంకు కి వెళ్లి ఇన్సూరెన్స్ కట్టుకుంటున్నా రన్నారు. ప్రజలు, మీ నాయకులు సహకరించక అసెంబ్లీ బాయ్ కాట్, పంచాయతీ ఎన్నికలు బాయ్ కా ట్, నీటి సంఘం ఎన్నికలు బాయ్ కాట్, జడ్పిటిసి ఎన్నికలు బాయ్ కాట్ అనే విధంగా చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేసారు.

## గుంతల్లో దిగితే గాయాలే - అదుపు తప్పితే ప్రాణాలు గాలిలోకే

ప్రమాదాలకు నిలయాలు - హైవే రోడ్డు గుంతలు

రాజంపేట,డిసెంబర్ 15,ప్రభాత వార్త :



కడప చెన్నె ప్రధాన రహదారిపై ప్రయాణాలు చాలా గడసుగా ప్రమాదాలుగా ఉన్నాయి. రోడ్డుపై ఉన్నవి చిన్న చిన్న గుంతలే కదా అని వేగంగా ప్రయాణాలు చేస్తే పప్పులో కాలేసినట్లే. ఆ రోడ్డుపై ఉన్న గుంతల్లో ద్విచక్ర వాహనాలు దిగితే క్రింద పడి గాయాల పాలు కావాల్సిందే. మరి కాస్తా వేగంగా వచ్చి అదుపుతప్పి అదే గుంతల్లో దిగితే ప్రాణాలు గాలిలో కలిసిపోవలసిందే ఈ రోడ్డు పై ప్రయాణాలు, వాహనదారులకు, ప్రయాణికులకు నల్లేరుపై నడకలా ఉన్నాయి. ఆదివారం ఈ ప్రధాన రహదారి పుల్లంపేట, కోడూరు మద్యలోని కేవలం 15కిలోమీటర్ల లోపే 8 మంది ద్విచక్రవాహనాల్లో ప్రయాణించే ప్రయాణికులు గుంతలో దిగి గాయాల పాలయ్యారు. నిత్యం రద్దీగా వాహనాల, ప్రయాణికులు తిరిగే ఈ రోడ్లపై అడుగడుగునా ప్రమాదాలను పొంచే అంతంత పెద్ద పెద్ద గుంతలున్నప్పటికీ అదేదారినే సంబంధిత శాఖాధికారులు, అంతా మాదే అని చెప్పుకొనే ప్రజా ప్రతినిధులు చూస్తూ ప్రయాణించడం చాలా దారుణంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం గుంతల రహిత రహదారుల కోసం వందల కోట్ల నిధులు కేటాయించింది. ఈ నిధులతో ఇటీవల పెయింగల్ తుఫాన్‌కు ముందు పలుకుబడులతో పనులు తెచ్చుకున్న మరమ్మత్తుల గుత్తేదారులు వాటిపై కంకర పోసి దానిపై ఆయిల్ పోసి గుంతలు పూడ్చి రోడ్డును మరమ్మత్తులు చేశామన్న పేరుతో మసి పూసి మారుడు కాయ చేశారు. ఈ పనులు చేసిన కాంట్రాక్టర్‌లకు అధికారులు బిల్లులు ఇచ్చారోలేదో తెలియదు కానీ తుఫాన్ ప్రారంభమైన తొలిరోజు తొలి చినుకులకే వారు గుంతలపై వేసిన కంకర, ఆయిల్ లేచిపోయి యధాతదంగా మరమ్మత్తుల ముసుగుల నుంచి గుంతలు దర్శనమిచ్చాయి. అప్పటి నుంచి ఇప్పటికీ రోజు రోజుకు గుంతలు పెద్ద పెద్ద బావులుగా తయారై ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయే గానీ అవి మరమ్మత్తులకు ఏ మాత్రం నోచుకోవడం లేదు. వీటి పట్ల చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత శాఖల అధికారులు ఏమయ్యారో ఆర్భాటంగా గుంతల రహిత రహదారులకు వందల కోట్లు నిధులు తెచ్చామని గొప్పలు చెప్పుకొనే ఆయా నియోజకవర్గాల్లోని నాయకులేమయ్యారో తెలియడం లేదు. ఇప్పటికే ఎక్కడ సూచినా ప్రతిరోజు ఈ హైవే రోడ్డుపై ఎంతో మంది ప్రమాదాలకు గురై గాయపడుతున్నారు. ఎందరో ప్రాణాలు కూడా గాలిలో కలిసిపోతున్నాయి. వాటి పట్ల చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ప్రమాదాల పట్ల కాసింత కనికరం కూడా లేకుండా రోడ్ల మరమ్మత్తులు చేసేందుకు పట్టీ పట్టనట్లు చేస్తున్న వైనం చూస్తుంటే ఆశ్చర్యంగా ఉంది.

## తగ్గిన టమోటా ధరలు కిలో రూ.10

మదనపల్లె, డిసెంబర్ 15 ప్రభాతవార్త :



టమోటా ధరలు గత మూడు రోజులుగా ఉన్నఫలం గా ధరలు తగ్గడంతో టమోటా రైతులు తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారు. ఆదివారం మార్కెట్‌యార్డులో పదికే జీల టమోటా బాక్స్ రూ.100లు ధర పలకగా కిలో రూ.10చొప్పున విక్రయించారు. ధరలు తగ్గడం వల్ల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. బయట ప్రాం తాల్లో టమోటాకు డిమాండ్ లేకపోవడం వల్లే ధరలు తగ్గాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. టమోటాకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతుబజార్‌లో వినియోగదారులకు విక్రయించాలని రైతు లు కోరుతున్నారు. ఇన్నాళ్ళు ధరలు ఉండి ఉన్నఫలంగా ధరలు తగ్గడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉం టున్నారు. లక్షలాదిరుపాయలు ఖర్చుచేసి సాగుచేసిన ట మోటాకు గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల రైతులు అధికంగా నష్టపోతున్నారు. టమోటా సాగుకు మద నపల్లె రెవెన్యూడివిజన్ రాష్ట్రంలోనేపేరుపొందింది. ఇక్కడ టమోటా మార్కెట్‌యార్డు కూడా వ్యాపార లావాదేవీలకు ఆసియా ఖండంలోనే పేరుపొందింది. మార్కెట్‌యార్డులో టమోటా వ్యాపార లావాదేవీలతో వేలాదిమంది కూలీలు, వందలాదిమంది వ్యాపారులు జీవనోపాది పొందుతున్నారు.

## నాగమ్మ తల్లిని దర్శించుకున్న ముక్కా రూపానందరెడ్డి

ఓబులవారిపల్లె, డిసెంబరు 15, ప్రభాతవార్త:

నాగవరం నాగమ్మ తల్లిని ఆదివారం కడప కుడా ఛైర్మన్ టీడీపీ రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రూపానందరెడ్డి ఎమ్మెల్యే అరవ శ్రీధర్, యువ నాయకులు సాయివికాస్‌రెడ్డిలు జనసేన నాయకులు ఆహ్వానం మేరకు దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి దేవస్థానాన్ని సందర్శించిన జీయర్ స్వామి

బద్వేలు అర్బన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త



బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్ నందు నూతనంగా నిర్మిం చిన అయ్యప్ప స్వామి దేవస్థానం ను శ్రీ శ్రీ శ్రీ అష్టాక్షరి సంపత్ కుమార్ జీయర్ స్వామి వారు సందర్శించి భక్తులకు మంగళ శాస నాలు అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశం లోని అన్ని దీక్షల కంటే అయ్యప్ప స్వామి దీక్ష ప్రత్యేకమైన దీక్ష అని తెలిపారు .ఈ దీక్ష ప్రతి ఒక్కరూ పాటించి వారి జీవన విధా నంలో ఉన్నత స్థాయికి చేరుకొని మోక్ష సాధనకు తోడ్పడుతుందని తెలిపారు. దీక్షాకాలమందు ఆహారాన్ని మితంగా తీసుకొని శాం తంగా జీవితాన్ని గడుపుతూ కోపం ద్వేషం కక్ష తదితర లక్షణా లను పూర్తిగా విడనాడి ఇంద్రియాలను అదుపులో ఉంచుకొని ఎల్లప్పుడు అయ్యప్ప స్వామి నామ స్మరణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి సేవా సంఘం అధ్యక్షులు రాగిమాను ప్ర తాప్ కుమార్, ఉపాధ్యక్షులు కొప్పరపు ప్రభాకర్, కార్యదర్శి కొండపల్లి వెంకట సుభాష్ కుమార్, కోశా ధికారి దొంతంశెట్టి జయ కుమార్ ,శాశ్విత సభ్యులు పోలిచెర్ల చిన్న వెంకటసుబ్బయ్య, మునె య్య, గురు స్వామి కుప్పాలశీను, పెద్దినేని వీర కామేష్, సింగంశెట్టి సుధీర్ కొప్పరపు వెంకటసుబ్బయ్య, కటారు రామ య్య ,రవి, గురుస్వామి ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కుప్పం వెంకట సుబ్బారావు, కొవ్వూరు నారా యణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిల్డప్ రవి వాపు చూసి బలుపు అనుకోవద్దు



పులివెందుల, డిసెంబర్ 15, ప్రభాతవార్త :

బిల్డప్ రవి వాపు ను చూసి అది బల్పు అనుకోవద్దు కొన్ని రోజులకు వాపు తగ్గుతుంది అని పోలీస్ వ్యవస్థను ఒక పక్క రెవిన్యూ వ్యవస్థను మరో పక్క పెట్టుకొని, వైకాపా ఎన్నికలను బహిష్కరించిన కూడా అన్ని స్థానాలను ఏకగ్రీవం చేసుకోలేని దదమ్మవు నీవు అని వైకాపా నాయకులు నాగేళ్ళ సాంబ శివారెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ చిన్నప్ప, నూరు భాష సంఘ అధ్యక్షుడు ఒతూరు రసూల్ తదితర నాయకులు అన్నారు. ఆదివారం స్థానిక జగన్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పులివెందుల తాలూకా వ్యాప్తంగా నీటి సంఘాల ఎన్నికలలో మేము బహిష్కరించినప్పటికీ 32 నీటి సంఘాల పరిధిలో 288 టీసీ మెంబర్స్‌కు ఎన్నికల జరిగితే మీరు 21 స్థానాలకు అభ్యర్థుల నిలబెట్టుకోలేని దీన పరిస్థితి పరిస్థితి మీది అని ఇది మీకు విజయమా అని సూటిగా ప్రశ్నించారు. నియోజకవర్గంలోని వైఎస్ఆర్‌పీ మద్దతుదారులకు ఒక్కరికి కూడా నో డ్యూస్ సర్టిఫికేట్స్ ఇవ్వని పరిస్థితుల వలనే వైఎస్ఆర్సీపీ ఎన్నికలను బహిష్కరించింది అని దమ్మంటే రైతులకు అందరికీ నో డ్యూ సర్టిఫికెట్ జారీ చేసి ఎన్నికలకు సిద్ధం అయి ప్రజా బలం ఎవరికి వుందో తేల్చుకుందాం అని సవాల్ విసిరారు. వంద శాతము ఏకగ్రీవంగా (వైఎస్ఆర్సీపీ ఎన్నికలను బహిష్కరణ చేసిన కారణంగా) చేసుకోవలసిన ఎన్నికల్లో కూడా 21 టీసీ మెంబర్స్ స్థానాలకు అభ్యర్థులను కూడా నిలబెట్టుకోలేకపోయినారు. ఇది మీ పార్టీ పరిస్థితి ఏకగ్రీవంగా వచ్చే పదవికి కూడా మీ పార్టీ తరపున అభ్యర్థులు దొరకని పరిస్థితి మీది అన్నారు. 2024 లోనే పులివెందుల ప్రజలు నీ బట్టలు విప్పి మీ నాయకుడి ముందు నెలబెట్టినది మర్చిపోయావా, అన్ని వ్యవస్థలు అడ్డుపెట్టుకున్న వీటిని ఎన్నికలు అంటారా లేక టీడీపీ ఈవెంట్ అంటారో ప్రజలను అడుగు తెలుస్తుంది.వివేకా హత్య ను రాజకీయంగా వాడుకోకపోతే నీకు నీ పార్టీ లో కూడా మునగడ లేదు గత ఎన్నికల్లో ఎన్ని రాజకీయాలు చేసిన, వైఎస్ కుటుంబాన్ని భ్రష్టు పట్టించాలని నెత్తి నోరు కొట్టుకున్న పులివెందుల ప్రజలు నిన్ను బాయ్ కాట్ చేసి బాత్రూమ్ లో వేస్ట్ పేపర్ లో చెత్తకుండీ లో వేసేశారు అన్నారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ పోటీ ఏట్ల చేస్తుందో చూస్తాం అని బీటెక్ రవి అనడం చూస్తే అతను నియంత అనుకుంటున్నాడు అని వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా వైసిపి ప్రతి స్థానానికి పోటీ చేసి తిరుతాము అని దమ్ముంటే అడ్డుకోవాలని అన్నారు.ప్రజా బలం మాకు వుంది అని ప్రజా క్షేత్రంలో ఎవరికి ప్రజా బలం వుందో అర్థం అవుతుంది అన్నారు.ప్రస్తుత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యం ను అపహస్యం చేసింది అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వేమన జడ్పిటిసి సభ్యులు భయప రెడ్డి, మార్కెట్ మాజీ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైకాపా నాయకులు సాంబశివారెడ్డి, రవికుమార్ రెడ్డి, దశరత రామిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, రామముని రెడ్డి, ఓ రసూల్, శివ శంకర్ రెడ్డి, మాజీ సివిల్ సప్లయి డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కిషోర్ పాల్గొన్నారు.

## యూసీఎల్ ఉద్యోగి కాలవలో పడి గల్లంతు

పులివెందుల, డిసెంబర్ 15, ప్రభాతవార్త :

పులివెందుల యురేనియం కర్మాగారంలో పనిచేస్తున్న పాలగిరి రామాంజనేయులు (28 సం) కాలవలో పడి గల్లంతు అయ్యాడు. ఆదివారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లిన రామాంజనేయులు పరిధిలోని నల్లపురెడ్డిపల్లి రహదారి సమీపంలో ఉన్న కాలువ గట్టున మోటార్ బైకు చెప్పులు వదిలి కనిపించలేదు. ఈ విషయాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారాన్ని ఇచ్చారు కాలువలో పడి గల్లత్తు అయి ఉండవచ్చునని పోలీస్, ఫైర్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. రామాంజనేయులు యురేనియం నందు ఏ ఎం డి ఆపరేటర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ పని చేస్తున్నాడు. సొంత గ్రామము వేముల మండలం, మబ్బు చింతలపల్లి ప్రస్తుతం పట్టణంలోని ఎరుగుడిపల్లెలో నివాసం ఉంటున్నారు. కాలవలో పడి గల్లంతు అయినా రా, ఎవరైనా అపహరించారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## అంగళ్లు సర్పంచి అరెస్ట్

మదనపల్లి క్రైమ్ డిసెంబర్ 15 ప్రభాతవార్త.

అంగళ్లు వైసీపీ సర్పంచ్ విశ్వనాథ రెడ్డిని పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. సీఐ రమేష్ వివరాల మేరకు కురబలకోట మండలం అంగళ్లులో ప్రభుత్వం 2019లో పోలీసులకు స్థలం కేటాయించింది. ఆ భూమిని గుడి పేరుతో సర్పంచి విశ్వనాథరెడ్డి, మరికొందరు కబ్జాచేయడానికి చదును చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సర్పంచి విశ్వనాథరెడ్డితో పాటు మరో ఐదుగురిపై ముదివేడు స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జనసేనకు సహకరించిన టిడిపి నాయకులకు ధన్యవాదాలు

బద్వేలు అర్బన్, డిసెంబర్ 15 ,ప్రభాత వార్త



శనివారం జరిగినటువంటి నీటి సంఘం ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిలో భాగంగా జనసేన పార్టీకి బద్వేల్ పెద్ద చెరువుకు చైర్మన్‌గా కొరపాటి సురేంద్ర వైస్‌చైర్మన్‌గా, దద్దం వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినదని దీనికి పూర్తిగా సహకరించినటువంటి టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి, బిజెపి నాయకులు బొజ్జా రోషన్నలకు జనసేన మాజీ సేవాదళ్ ఇంచార్జ్, బద్వేల్ జనసేన సీనియర్ లీడర్ తుడిమెల్ల మురళీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. గతంలో కూడా బద్వేల్‌లో ఐదు రేషన్ షాపులు ఖాళీ అయితే అందులో జనసేనకు రెండు కేటాయించడం జరిగిందన్నారు. అధికారంలో ఉన్నప్పటికీ జనసేన పార్టీ బద్వేల్‌లో నిర్మాణ దశలో ఉండడం వల్ల ఇటు ప్రజలకు మంచి చేస్తూ తద్వారా పార్టీ బలోపేతానికి కూడా జనసేన నాయకులుగా చొరవ తీసుకొని ముందుకు వెళ్లడం జరుగుతుంది వీటికి పూర్తిగా సంపూర్ణంగా సహకరించిన తెలుగుదేశం, బిజెపి పార్టీలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## పేకాట రాయుళ్ళు అరెస్ట్

సుండుపల్లి, డిసెంబర్ 15,ప్రభాతవార్త:

మండల పరిధిలోని బూడిదేటి పల్లె సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు తమ సిబ్బందితో పేకాట స్థావరంపై దాడి చేశారు. అక్కడ జూదం ఆడుతున్న 6 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.5700/ నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## గరుడ సేవ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ



బద్వేల్ అర్బన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త

బద్వేలు నియోజకవర్గంలోని లక్ష్మీ పాలెం గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీ ప్రసన్నలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి గరుడ సేవ మహోత్సవంలో ఎమ్మెల్సీ బీసీ గోవిందరెడ్డి పాల్గొన్నారు. 18 వ వార్డు ఇన్చార్జి మాచుపల్లి రజినీకాంత్ ఆహ్వానం మేరకు ఆయన విచ్చేసి కంకణ దారుడైన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గరుడ వాహనం మోస్తూ శ్రీవారిపట్ల భక్తి చాటుకున్నారు. భక్తి ప్రీతికి తాను దాసుడని గరుడ వాహనంపై ఊరేగుతూ శ్రీవారు చాటి చెప్పారు. గరుడ వాహన దారుడైన శ్రీవారిని దర్శించుకోవడం సర్వ పాప పరిహారణకు మూలమని వేద పండితులు పేర్కొన్నారు. అంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి ,మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు సుందర్ రాంరెడ్డి, సర్పంచ్ రమణయ్య, వార్డు కౌన్సిలర్లు వరలక్ష్మి, రజిని, వెంకటసుబ్బయ్య, పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాములు, రఘురాం రెడ్డి, వెంకటసుబ్బయ్య, చాపాటి సాయినారాయణరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## అంతర్ పంటల సాగు ద్వారా అధిక దిగుబడులు

ఓబులవారిపల్లె, డిసెంబరు 15, ప్రభాతవార్త:



రైతులకు అతి సులువైన పంటలు అంతర పంటల ద్వారా అధిక లాభాలు ఆశించవచ్చని ఎంసీఏ బుల్లయ్య సూచించారు. ఆదివారం మండల పరిధిలోని బాల్‌రెడ్డిపల్లి గ్రామంలో నాగర్ల లక్ష్మమ్మ ప్రధాన పంట అయిన అరటి తోటలో బంతిపూలు నోగు పెసరు అలసంద పంటలను సాగు చేయడంతో అధిక దిగుబడులు వస్తాయని ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయం జీవామృతం ద్వారా నిస్కారి చేసి పంటలకు అందిస్తే అధిక దిగుబడులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు శంకరయ్య, అధికారులు రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పండ్లు పంపిణీ

బద్వేల్ అర్బన్ ,డిసెంబర్ 15 ప్రభాతవార్త



బద్వేల్‌లోని ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రయం నందు, గట్టుపల్లి చారిటబుల్ ఫౌండేషన్ ప్రారంభించిన సందర్భంగా ఆదివారం ఫౌండేషన్ చైర్మన్ గట్టుపల్లి మల్లెం కొండారెడ్డి, సెక్రటరీ గీతాల పెంచల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రయము నందు వృద్ధులకు ఒకే కట్ చేసి పండ్లు పంపిణీ చేసి వారి యొక్క ఆనందాన్ని నిరాశ్రయులైన వృద్ధులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సెక్రటరీ గీతాల పెంచల్ రెడ్డి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అన్న నానుడి ననుసరించి, గట్టుపల్లి చారిటబుల్ ఫౌండేషన్ అనేది చైర్మన్ గట్టుపల్లి మల్లంకొండా రెడ్డి ప్రోత్సాహంతో పేదలను అన్ని విధాల ఆదుకోవడం కోసం వారికి అవసరమైనటువంటి విద్యా, వైద్య ,ఆహార మొదలగు విషయాలలో అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ భవిష్యత్ కాలంలో సమాజానికి చాలా ఉపయోగకరంగా ఉండడం కోసం ,ఈ యొక్క సంస్థను ఏర్పాటు చేయడమైనదని సంస్థ సెక్రటరీ గీతాల పెంచల్ రెడ్డి , ట్రెజరర్ గట్టుపల్లి మాధవి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సంస్థ కమిటీ మెంబర్లు గీతాల వెంకటరత్నం రెడ్డి, కత్తెరపల్లి నాగార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కారం

కలికిరి, డిసెంబరు 15, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ గజ్జలవాండ్లపల్లె మరియు మర్రికుంటపల్లె రోడ్డు గ్రామాల్లో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి గిరిలు గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించడం జరిగింది. పంచాయతీలోని 2 గ్రామాల్లో రక్షిత మంచినీటి బోర్లు మరమ్మతుకు గురికావడంతో మంచినీటి సమస్య తలెత్తింది. సమాచారం తెలుసుకున్న సర్పంచ్, కార్యదర్శి బోరు మోటార్లకు మరమ్మతులు చేయించి గ్రామాల్లో మంచినీటి సమస్య పరిష్కరించడం జరిగింది. దీంతో గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఘనంగా పౌర్ణమి వేడుకలు



కలికిరి, డిసెంబరు 15, ప్రభాతవార్త:

వాల్మీకిపురం మండలం గండబోయినపల్లి కోటలో వెలసిన శ్రీ సత్యమ్మ తల్లి ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకొని ఆలయం కమిటీ ఛైర్మన్ పులి సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన ఆదివారం అమ్మవారికి పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వేదపండితుల వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాజారెడ్డి తనయుడు నిరంజన్‌రెడ్డి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల సంఘం అధ్యక్షులు బి.అమృతనాథరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, సర్పంచ్ గుర్రప్ప, ఓబుల్‌రెడ్డి, శేఖర్, పూజారులు కృష్ణయ్య, ఉత్తన్న మరియు భక్తులు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేత దిశగా కార్యాచరణ

చిట్వేలి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:

గ్రామ స్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేసే విధంగా కార్యాచరణ చేపట్టామని మండల మహిళా అధ్యక్షురాలు రాయని ఆదిలక్ష్మమ్మ అన్నారు. ఆదివారం రాష్ట్ర,జిల్లా నాయకుల సూచన మేరకు గ్రామస్థాయి బూత్ లెవెల్ కమిటీలను నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా కేకే వడ్డేపల్లి గ్రామంలో 14 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షురాలుగా రాట కొండ వెంకట లక్ష్మమ్మ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు బాపూజీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెవిటి మూగ సంఘానికి సంపూర్ణ సహకారం

మదనపల్లె, డిసెంబర్ 15 ప్రభాతవార్త :

పట్టణంలోని చెవిటి, మూగ సంఘానికి సంపూర్ణ సహకారం ఇవ్వనున్నట్లు ప్రముఖ దంత వైద్యులు ఐ.అనీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. టిటిడి కళ్యాణ మండపంలో ఆదివారం చెవిటి,మూగ సంఘం 25వ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన దంతవైద్యులు మాట్లాడుతూ చెవిటి, మూగ సభ్యులు ఎప్పుడైనా తనను కలవచ్చునని, వైద్యపరంగా కూడా తాను ఉచితంగా సేవలు అందిస్తానన్నారు. సంఘం బలోపేతానికి ఆర్థికంగా కూడా చేయూతనివ్వనున్నట్లు తెలిపారు. తాత్కాలికంగా రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. అనంతరం గౌరవ అధ్యక్షులు జీవి. శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను చెవిటి, మూగ సంఘం సభ్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీరికిప క్కాభవన నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించాన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్, సెక్రటరీ చలపతి, ప్రముఖ వైద్యులు ఐ.ఈశ్వర్‌రెడ్డి, చెవిటిమూగ సంఘం సభ్యులు పాల్గొన్నారు.




## ఆది పురుషుడు పొట్టి శ్రీరాములు



తంబళ్లపల్లె, డిసెంబరు 15, ప్రభాతవార్త:

ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కోసం అసువులు బాసిన పొట్టి శ్రీరాములు రాష్ట్రానికి ఆది పురుషుడుగా చరిత్రలో నిలిచిపోయారని ఎంఈవో త్యాగరాజు కొనియాడారు. ఆదివారం మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా ఎంఈవో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవి అయిన మహా పురుషుడు పొట్టి శ్రీరాములు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బలైన టెంపో డ్రైవర్

తంబళ్లపల్లె, డిసెంబరు 15, ప్రభాతవార్త:



ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బొలెరో డ్రైవర్ బలయ్యాడు. ఇంట్లో ఉరి వేసుకొని బలవన్మరణం చెందాడు. తంబళ్లపల్లె మండలంలో ఆదివారం ఉదయం వెలుగు చూసిన విషాదకర ఘటనపై మృతుని కుటుంబీకుల కథనం. కొటాల పంచాయతీ, ఎగువ బోయపల్లికి చెందిన మాచినేని నరసింహులు కొడుకు మాచినేని మహేష్(28) తంబళ్లపల్లె మండలంలో టెంపో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కొంత కాలంగా ఆన్‌లైన్ గేమ్ ఆడి సుమారు రూ.15లక్షలు పోగొట్టుకున్నాడు. స్థానికంగా చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర మనోవేదనకు గురై ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మహేష్‌కు భార్య శివ ప్రత్యూషతో పాటు ఏడాది చిన్నారి శశిర కలదు. శనివారం రాత్రి ఇంట్లో భార్య, కుమార్తె కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపిన మహేష్ రాత్రి ఉరి వేసుకొని మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపించింది. కుటుంబ పెద్దగా అందరినీ పోషించాల్సిన మహేష్ ఆకస్మిక మృతితో ఆ నిరుపేద కుటుంబం ఆశ్రయం కోల్పోయింది. ప్రభుత్వం ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు తంబళ్లపల్లె ఎస్సై లోకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి మహేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## పెద్దేరు ప్రాజెక్టు జిల్లాకే ఆదర్శంగా నిలవాలి



తంబళ్లపల్లె, డిసెంబరు 15, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని రైతులకు జీవగర్రగా నిలిచిన పెద్దేరు ప్రాజెక్టును వ్యవసాయ రంగంతో పాటు ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి జిల్లాకే ఆదర్శంగా నిలవాలని పెద్దేరు ప్రాజెక్టు నూతన సాగునీటి సంఘం అధ్యక్షుడు కొటాల శివకుమార్, టీసీ మెంబర్లను తంబళ్లపల్లె టీడీపీ ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి సూచించారు. ఆదివారం ఆయన టీడీపీ సమన్వయకర్త మల్లికార్జున నాయుడులు కలిసి పెద్దేరు ప్రాజెక్టు నూతన ఛైర్మన్‌తో పాటు టీసీ మెంబర్లను సత్కరించి గెలుపునకు సహకరించిన మాజీ సర్పంచ్ సిద్ధమల్‌రెడ్డి, చల్లపల్లి వేణుగోపాల్‌రెడ్డి, తంబళ్లపల్లె, పెద్దమండెం మండలాల టీడీపీ కుటుంబ సభ్యులను ప్రశంసించారు. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి, మల్లికార్జున నాయుడులను నూతన కార్యవర్గం దృశ్యాలువ పూలమాలలతో గౌరవించారు. పెద్దేరు ప్రాజెక్టుకు పూర్వవైభవం తీసుకువచ్చి ప్రతి ఆయకట్టు రైతు వ్యవసాయం పండగలా చేసుకొనేలా కృషి చేసి ప్రముఖ పర్యాటక కేంద్రానికి మీ ఇరువురి సహకారంతో రాష్ట్ర సీఎం ఇన్‌ఛార్జి మంత్రి, ఇరిగేషన్ మంత్రి సహకారంతో అభివృద్ధి చేస్తామన్నారు. ఆయన వెంట వైస్ ఛైర్మన్ శివయ్య నాయుడు, అల్లావుద్దీన్ పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయకాలనీలోని ఇంటిలో చోరీ

కడప క్రైం, డిసెంబరు 15, ప్రభాతవార్త:



కడప నగరంలోని చిన్నచౌకు పీఎస్ పరిధిలో శ్రీకృష్ణదేవరాయ కాలనీలో రాజశేఖర్ అనే వ్యక్తి నివసిస్తున్న ఇంటిలో చోరీ జరిగింది. రాజశేఖర్ అతని భార్యతో కలిసి హౌసింగ్ బోర్డు కాలనీలోని పాత టీడీపీ కార్యాలయం భవనంలో ఫ్లెక్సీలు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. భవన నిర్మాణాలను చేపడుతుంటారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సదరు ఇంటిలో నివాసం ఉంటున్న తాము శని, ఆదివారాలు సెలవు కావడంతో తమ స్వగ్రామమైన చక్రాయపేటకు వెళ్లారు. తరువాత ఆదివారం మధ్యాహ్నం రావాల్సి ఉంది. కానీ ఆదివారం మధ్యాహ్నం రావాల్సి ఉంది. కానీ ఆదివారం ఉదయం ఎదురింటివారు ఫోన్ చేసి ఇంటిలో లైట్లు వెలుగుతున్నాయని బయట వాకిలి ఎదురింటివారు ఫోన్ చేసి ఇంటిలో లైట్లు వెలుగుతున్నాయని బయట వాకిలి తెరిచిఉందని చెప్పారు. వెంటనే బాదితుడు హుటాహుటిన తాము ఉంటున్న ఇంటికి బయలుదేరి వచ్చారు. ఇంటికి వచ్చి చూసేత తలుపుకున్న తాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. ఇంటిలోని బెడ్ రూంలో ఉన్న బీరువాను పగలగొట్టి అందులోని 15 తులాల బంగారు ఆభరణాలను, రెండు కిలోల వెండి ఆభరణాలను, రూ.4.50లక్షల నగదును అపహరించుకొని వెళ్లిపోయారు. సంఘటన స్థలం ఇల్లును చిన్నచౌకు సీఐ ఓబులేసు, ఎస్ఐ ఎన్.రాజేశ్వర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది క్లూస్ టీం వారు వచ్చి పరిశీలించారు. బాధితుడు ఫిర్యాదు మేరకు విచారణ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నచౌకు సీఐ ఓబులేసు, ఎస్సై రాజరాజేశ్వర్‌రెడ్డిలు మాట్లాడుతూ చోరీలు జరగకుండా స్థానికంగా ఉన్న ప్రజలు ఒకరినొకరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా ఊళ్లకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా ఎల్‌హెచ్‌ఎంఎస్ కెమెరాలను దయల్ వందకు ఫోన్ చేసి తెప్పించుకొని తమ ఇళ్లలో అమర్చుకోవాలని సూచించారు. స్థానికంగా ప్రజలు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు

సిద్దవటం, డిసెంబరు 15, ప్రభాతవార్త:

సిద్దవటం మండలం భాకరాపేట పోలీస్ బెటాలియన్‌లో ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కమాండెంట్ డి.నాగేశ్వరప్ప ముఖ్య అతిథిగా హాజరై అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఇంధ్ర రాష్ట్ర అవతరణ కోసం చేసిన త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ అసిస్టెంట్ కమాండెంట్ కె.వెంకటరెడ్డి, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



## మాచుపల్లి ఖాదర్ బంగ్లా వంతెన నిర్మాణం జరిగేనా?

### - సిద్దవటం మండలం ప్రజల ఆకాంక్ష నెరవేరేనా..!

సిద్దవటం, డిసెంబరు 15, ప్రభాతవార్త:



సిద్దవటం మండలం మాచుపల్లె ఖాదర్‌బంగ్లా పెన్నానది వంతెన నిర్మాణం కలగానే ఉంది. దాని కోసం పలు ప్రాంతాల ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారు. ఈ మార్గం ఆంగ్లేయుల కాలం నుంచి కడప-పోరుమామిళ్ల రహదారిగా ఆర్‌అండ్‌బి దస్త్రాల్లో ఉంది. పెన్నానది అడ్డుగా ఉండడంతో ప్రయాణికులు సాగడం లేదు. పురాతన కాలంలో వేసవిలో నీరు లేని సమయాల్లో రాకపోకలు సాగేవని పెద్దలు చెబుతున్నారు. ఈ మార్గంలోని పెన్నాపై వంతెన నిర్మాణానికి 1988లో అప్పటి సీఎం ఎన్టీ రామారావు శంకుస్థాపన చేశారు. రూ.కోటి నిధులతో వంతెన నిర్మాణ పనులు ప్రారంభించారు. అప్పట్లో పునాది పనులు జరుగుతుండగా వరద నీరు ఉద్ధృతంగా రావడంతో నిర్మాణ సామగ్రి కొట్టుకుపోయింది. అనంతరం సంబంధిత గుత్తేదారు నిర్మాణ పనులు నిలిపేశారు. ఏళ్లు గడుస్తున్నా ఆ పనులు కొనసాగలేదు. కూటమి ప్రభుత్వంపై ప్రజల ఆశలు మాచుపల్లె పెన్నా ఒడ్డున శంకుస్థాపన శిలాఫలకం తరువాత సిద్దవటం పెన్నానదిపై రూ.12.50కోట్లతో వంతెన నిర్మించారు. అప్పటి సీఎం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రారంభానికి వచ్చి మాట్లాడుతూ మాచుపల్లె ఖాదర్ బంగ్లా పెన్నా వంతెన నిర్మిస్తామని హామీ ఇచ్చారు. తరువాత ఆయన మరణించడంతో ప్రతిపాదనలు మరుగునపడ్డాయి. 2016లో రూ.38కోట్లకు ప్రతిపాదనలు పెరిగాయి. కానీ నిధులు మంజూరు కాలేదు. 2019లో ప్రతిపాదనలు రూ.56.63 కోట్లకు చేరాయి. జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో కూడా వంతెన మంజూరు కాలేదు. 2023లో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శిగా నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా సిద్దవటం మండలంలోని టక్కోలి, మూచుపల్లి సిద్దవటం మీదుగా వెళ్లారు. మాచుపల్లె గ్రామంలో తెదేపా నాయకులు సమస్యను ఆయన దృష్టికి తెచ్చారు. తెదేపా ప్రభుత్వం రాగానే తప్పకుండా వంతెన నిర్మాస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం తెదేపా కూటమి అధికారంలోకి రావడంతో వంతెన నిర్మాణంపై ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. ప్రజా ప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరన

సిద్దవటం, డిసెంబరు 15, ప్రభాతవార్త:

సిద్దవటం మండలంలోని మాధవరం-1 గ్రామంలో ఓంశాంతి బ్రహ్మకుమారి 2025 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్ ఆవిష్కరణ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందర్భంగా త్యాగమూర్తుల ఆశయాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకొని ఐకమత్యంగా కూటమి ప్రభుత్వంలో పట్టణాలు, గ్రామాల అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామన్నారు. మరియు సిద్దవటం మండలం మాధవరం పంచాయతీ రోడ్డు నెంబర్-7 నందు సెలూన్ షాపును అతికారి కృష్ణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ సుధా మురళీ, సిద్దవటం సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య, గంజి సుబ్బరాయుడు, ఎన్నారై చంద్ర, విద్యాకమిటీ ఛైర్మన్ నాగార్జున, శ్రీకాంత్, గౌస్, ఆరీఫ్, కూటమి నేతలు, జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఛైర్మెన్‌ల ఏకగ్రీవంపై ఏఈని సన్మానించిన ఎమ్మెల్యే

మదనపల్లె, డిసెంబర్ 15 ప్రభాతవార్త :



నియోజకవర్గంలో సాగునీటి సంఘాల ఛైర్మెన్‌ల ఎన్నిక ఏకగ్రీవంపై ఇరిగేషన్ ఏఈ రాయల్‌బాబు రాజేంద్రప్రసాద్‌ను ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అభినందించారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసం వద్ద చెరువుసంఘ ఛైర్మెన్‌లతో పాటు ఏఈని శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నియోజకవర్గంలోని మదనపల్లె రూరల్, నిమ్మనపల్లె, రామసముద్రం మండలాల్లోని 16చెరువులకు ఛైర్మెన్‌ల ఎన్నిక ఏకగ్రీవానికి ఏఈ కృషి చేయడం అభినందనీయమన్నారు. అదే విధంగా ఎన్నికైన ఛైర్మెన్‌లు చెరువుల అభివృద్ధికి కృషి చేయాన్నారు. ముఖ్యంగా చెరువు కట్టలు, సాగునీటి కాలువలు, మొరవల మరమ్మత్తులకు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి




మదనపల్లె, డిసెంబర్ 15 ప్రభాతవార్త :

ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని కన్యకాపరమేశ్వరి స్వామి ఆలయం వద్ద పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు ఓంప్రకాష్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాముల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓంప్రకాష్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర అవతరణకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగఫలితమే అన్నారు. ఆయన సేవలను ప్రతి ఒక్కరూ కొనియాడాలన్నారు. అంతేకాకుండా పొట్టి శ్రీరాములను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబాన్ని పరామర్శించిన జయచంద్రారెడ్డి

ములకలచెరువు, డిసెంబర్ 15 ప్రభాతవార్త :

అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడిన రైతు కుటుంబాన్ని ఆదివారం తంబళ్ళపల్లె టిడిపి ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డి పరామర్శించారు. మొలకలచెరువు మండలం, వేపూరికోట గ్రామానికి చెందిన యువరైతు బయ్యారెడ్డి వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈనెల 13న బయ్యారెడ్డి వ్యవసాయానికి చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యకు పాల్పడ్డారు. టిడిపి ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డి, చీకుచెట్టుపల్లెకు వచ్చి ఆత్మహత్య చేసుకొన్న రైతు బయ్యారెడ్డి భార్య మల్లిక కుమార్తెలు సింధు, తేజశ్రీలను పరామర్శించి కుటుంబానికి అండగా ఉండడాన్ని భరోసా కల్పించారు. కుమార్తెల ఫీజును తాను చెల్లిస్తానని ఇంటివద్ద నుంచి కళాశాల యాజమాన్యం వారికి మాట్లాడి చెప్పడం జరిగింది. జయచంద్రారెడ్డితో నియోజకవర్గ సమన్వయకర్త సీడ్ మల్లికార్జుననాయుడు, మార్క్రిరి ఆంజనేయరెడ్డి, వేపూరికోట, ఎంపటిసి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎంపిటిసిఉ మూగి రవిచంద్ర, శేషారెడ్డి, ఎం.భాస్కర్‌రెడ్డి, పిడుగురెడ్డప్ప, ముత్ర శ్రీరాములురెడ్డి, బాల్‌రెడ్డి రమణారెడ్డి, బాల్‌రెడ్డి శంకర్‌రెడ్డి, కమిటీ అధ్యక్షులు బయ్యాక్రిష్ణప్ప, బూరుగుల క్రిష్ణప్ప, తదితర కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి

రామసముద్రం, డిసెంబర్ 15 ప్రభాతవార్త :

ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎంపిడిఓ కార్యాలయం, జడ్పిహైస్కూల్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. ఎంపిడిఓ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాముల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర అవతరణకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగఫలితమే అన్నారు. ఆయన సేవలను ప్రతి ఒక్కరూ కొనియాడాలన్నారు. అంతేకాకుండా పొట్టి శ్రీరాములను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిరాజ, ప్రభాకర్, నాగరాజు, శ్రీనివాసులు, దామోదర్, హనిత, హరి ఆచారి, రామూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఘన సన్మానం

కడప కార్పొరేషన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనార్టీ శాఖ సలహాదారులు షరీఫ్, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తఫాను కడప నగర పాలక సంస్థ మాజీ డిప్యూటీ మేయర్ అరిపుల్లా ఘనంగా సన్మానించారు. ఆదివారం కడపలో విలేకరులతో ఆరిపుల్లా మాట్లాడుతూ కడప నగరంలోని జయరాజ్ గార్డెన్ లో జమాయితే ఇస్లామిక్ వెల్ఫేర్ ముస్లిమ్ మైనార్టీ కమ్యూనిటీ సమావేశం జరగనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ మైనార్టీ శాఖ సలహాదారులు షరీఫ్, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తఫాను పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 28డివిజన్ టీడీపీ నేత అబ్దుల్లా బుచ్చర్, టీడీపీ నేతలు జిలానీ బాషా, అమీర్ బాబు తదితరులు ఉన్నారు.

## పౌర్ణమి సందర్భంగా అన్నదానం

ప్రొద్దుటూరు డిసెంబర్ 15 ప్రభాతవార్త



నియోజకవర్గం టిడిపి బీసీ నాయకులు శ్రీకృష్ణాలయ యాదవ సేవ కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రతి శనివారం, ప్రతినెల పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే అందులో భాగంగా ఆదివారం పౌర్ణమి సందర్భంగా స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలోని పెద్దమ్మ తల్లి చిన్నమ్మ తల్లి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు 300 మంది భక్తులకు అన్న ప్రసాదం అందించారు. అమ్మవారి ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రాజన్న తనయుడు చల్లా మహేష్ యాదవ్, చల్లా రవిశంకర్ యాదవ్ మూరబోయిన శ్రీనివాస్ యాదవ్ నల్లం రవిశంకర్ సీతంపల్లి రమణ బంగి శివ యేసు నాథరెడ్డి జయచంద్ర ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌మోహన్‌రాజుని కలిసిన నీటి సంఘం చైర్మన్లు



వీరబల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త:

మండలంలో శనివారం జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో గెలుపొందిన చైర్మన్లు, వైస్ చైర్మన్లు ఆదివారం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజుని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించారు. అనంతరం నేటి సంఘం ఎన్నికల్లో గెలుపొందిన సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భానుగోపాల్ రాజు, వీరబల్లి మండల సొసైటీ ప్రెసిడెంట్ కల్లూరి రామ్మోహన్ రెడ్డి, టిడిపి నాయకులు రెడ్డప్పరెడ్డి,ప్రతాప్ రెడ్డి, అమరేశ్వర రాజు, శ్రీధర్‌రెడ్డి సురేందర్‌రెడ్డి నందకుమార్ నాయుడు, మాజీ సర్పంచ్ మల్లికార్జున, గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రసాద్ రాజు, భాస్కరరాజు, రాయుడు, గంగయ్య, రామకృష్ణమరాజు, తెలుగు యువత సాయి రాజు, వినయ్, రమణ పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు





వీరబల్లి, డిసెంబర్15, ప్రభాత వార్త:

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు రెడ్డెయ్య, బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పల్లం రామచంద్ర మాట్లాడుతు మహనీయుల ఆశయాలను కొనసాగించడం భావి ఆంధ్ర పౌరుల యొక్క కర్తవ్యమని వారి ఆశయాలను కొనసాగించడానికి వారి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి ఆర్యవైశ్య సంఘం నాయకులు పవన్ కుమార్, వెంకటరమణ, సుబ్రహ్మణ్యం, సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల సమస్యల పరిష్కారానికి కషి



పీలేరు,డిసెంబరు 15 ప్రభాతవార్తః

కార్మికుల సమస్యల పరిష్కారానికి కషిచేస్తామని డిపో గౌరవాధ్యక్షులు యల్లల రెడ్డెప్పరెడ్డి అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో ఎన్ఎంయూ గౌరవఅధ్యక్షులుగా పీలేరుకు చెందిన యల్లలరెడ్డెప్పరెడ్డి ఎన్నికైయ్యారు. పట్టణంలో ఆర్టీసీ డిపో ఆవరణంలో ఎన్ఎంయూపి జెండా ఆవిష్కరణ చేశారు. ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు కూటమి కార్యకర్తలు కలిసి భారీగా ర్యాలీ నిర్వహించి అనంతరం చిత్తూరు మార్గంలోని షఫీ ప్యారడైజ్ కళ్యాణమండపంలో చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల ఎన్ఎంయూ ఉద్యోగ కార్మిక సంఘాలు విస్తతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రెడ్డెప్పరెడ్డి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిందని, గొప్పలు చెప్పుకుంటూ కార్మికుల సమస్యలుగాలికి వదిలేసిందన్నారు. గౌరవాధ్యక్షులుగా ఎన్నికైన రెడ్డెప్పరెడ్డికి ఎన్ఎంయూపి సంఘం రాష్ట్ర నాయకులు, మహిళ కార్మికులు శాలువలతో, గజమాలతో సత్కారం చేశారు. ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు కొత్తపల్లె శ్రీనాధరెడ్డి, గౌరవాధ్యక్షులుగా నారే సతీష్‌రెడ్డిని నియమించారు. బలమైన యూనియన్ ఎన్ఎంయూపి గౌరవాధ్యక్షులుగా యల్లల రెడ్డెప్పరెడ్డిని నియమిస్తూ బాధ్యతలు చేపట్టారు. గత ప్రభుత్వంలో పలు సంఘాలు వైసీపీ నాయకులు, నాయకత్వం వహిస్తూ వచ్చాయి. ప్రస్తుతం కిషోర్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో పీలేరు నియోజకవర్గ చరిత్ర తిరగరాసి గెలుపొందడంతో ఎదురులేని నాయకుడిగా పూర్తిస్థాయిలో పీలేరు ఆర్టీసీ డిపో పరిధిలో ఉన్న సంఘాలు కూటమి పార్టీ కైవసం చేసుకుంది. ఈకార్యక్రమంలో మూడు జిల్లాల అధ్యక్షులు బీఎస్‌బాబు, వేలు, ఎంఎస్ రావు, అన్నమయ్య జిల్లా కార్యదర్శి పీఎస్‌ఎంరాజు, ఎంసీ మెంబర్లు వినోద్‌బాబు, ఎన్ఎంయూపి ఉద్యోగ కార్మిక సంఘాలు, మహిళా ఉద్యోగులు తెదేపా, బీజేపీ, జనసేన పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## భక్తితో నాగారాపమ్మను దర్శించుకొన్న భక్తులు

సుండుపల్లె, డిసెంబర్ 15,ప్రభాతవార్త:



మండల పరిధిలోని పెద్దినేని కాలువ గ్రామ పంచాయతీ బండకాడ ఈడిగ పల్లెలో వెలసిన శ్రీ నాగారపమ్మ తల్లి సంతానం లేని వారికి సంతానం ప్రసాదించి, భక్తుల కోరికలు తీర్చే బంగారు కల్ప వల్లిగా ప్రసిద్ధి గాంచినది. ఆదివారం ఉదయాన్నే పూజారులు అమ్మవారికి పూలు, పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని బోనాలు, తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు

లక్కిరెడ్డిపల్లి : డిసెంబర్ 15 ప్రభాత వార్త



మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడివో సభా భవనంలో ఎండివో రెడ్డెయ్య, ఎంఈఓ కార్యాలయంలో ఎంఇఓ చక్రే నాయక్ లు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్థంతి సందర్భంగా ఘనంగా ఆయన చిత్ర పటానికి నివాళుల ర్పించారు. అనంతరం ఎండివో రెడ్డయ్య, ఎంఇఓ చక్రే నాయక్ లు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన త్యాగశీలి, గొప్ప మహనీయులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుని అన్నారు. ఈయన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న నిరాహార దీక్ష ప్రారంభించారాని , 58 రోజులపాటు సాగిన ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగా డిసెంబర్ 15న తన ఆశయ సాధనలో ప్రాణాలు అర్పించి అమరజీవి అయ్యాడన్నారు. ఆయన ఆత్మార్పణ ఫలితంగానే 1953 నవంబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటయిందన్నారు అందుకే ఆయన వర్ధంతిని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆత్మార్పణ దినోత్సవంగా ప్రకటించింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు ముక్త్యార్ అహ్మద్, సీఆర్పీలు రామ్మోహన్, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులతోనే ఉత్తీర్ణత

కడప కార్పొరేషన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:



కడపలోని ఎన్జీవో భవనం నందు ఏపీటీఎఫ్ అమరావతి ఆధ్వర్యంలో డిపార్ట్మెంటల్ పరీక్షలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సును ఏపీజేఏసీ జిల్లా చైర్మన్ శ్రీనివాసులు, ఏపీ ఎన్జీవో జిల్లా కార్యదర్శి రవికుమార్ ప్రారంభించి మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు డిపార్ట్మెంటల్ పరీక్షలు సులభంగా ఉత్తీర్ణత కావాలంటే శిక్షణా తరగతులలో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. ఎపిటిఎఫ్ అమరావతి అవగాహన సదస్సు ఉద్యోగులందరికీ రూల్స్ పట్ల అవగాహన పెంపొందించే విధంగా ఉందన్నారు. డిపార్ట్మెంటల్ పరీక్షలు ప్రశ్న పత్రంపై అవగాహన పెరిగిందని చెప్పారు. ఏపీటీఎఫ్ అమరావతి రాష్ట్ర అధ్యక్షులు సివి ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం దృష్ట్యా ఏపీటీఎఫ్ అమరావతి చైతన్య సదస్సులను ఏర్పాటు చేసిందన్నారు. పించన్ కోడ్, ట్రెజరీ కోడ్ ,భారత రాజ్యాంగం పై పట్టు సాధిస్తే 141 పేపర్ ఉత్తీర్ణత సులభతరం అవుతుందని తెలిపారు. 88 ,97 పేపర్లు ఉత్తీర్ణత 90 శాతం సక్సెస్ రేట్ కలిగిన ఏపీటిఎఫ్ అమరావతి మెటీరియల్ చూసుకోవాలని వివరించారు. అనంతరం కడప, అన్నమయ్య జిల్లాల అధ్యక్షులు ఈశ్వరచంద్ర, ఉమాకాంత్, ఉపాధ్యాయులు రమేష్, నజీర్ లు మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, సత్యం, వీరప్రసాద్, పద్మజ లతోపాటు ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సుగవాసిని కలసిన అధ్యక్ష ఉపాధ్యక్ష టిసి నెంబర్లు

సుండుపల్లి, డిసెంబర్15,ప్రభాతవార్త:



మండలంలోని శనివారం జరిగిన తిమ్మసముద్రం ఊటచెరువు నీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులు ఏకగ్రీవంగా కైవసం చేసుకొన్న లాగిశెట్టి రామాంజులు, ఉపాధ్యక్షుడుగా షైక్ ఖలీల్ బాషా ఎన్నికైన సందర్భంగా రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ సుగావాసి బాలసుబ్రమణ్యంను ఆదివారం కలవడం జరిగింది.ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సాగునీటి సంఘం ఎన్నికలలో గెలుపొందిన వారికి అభినందనలు తెలియజేస్తున్నానని, గత ప్రభుత్వ హయాంలో సాగునీటి వినియోగదారుల సంఘాలను నిర్వీర్యం చేసి ఎన్నికలు నిర్వహించకపోవడంతోపాటు వాటి నిర్వహణను అస్సలు పట్టించుకోకపోవడం వల్ల సాగులో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మసముద్రం గ్రామానికి సంబందించి టిడిపి మాజీ మండల అధ్యక్షుడు శివకుమార్ నాయుడు, డీలర్ రామనాధ రెడ్డి, మాజీ సర్పంచ్ జయరాం నాయుడు, సొసైటీ మాజీ అధ్యక్షుడు జయరామనాయుడు, సత్యం నాయుడు, పోతగాని నాగసుబ్బయ్య, కృష్ణయ్య, యల్లంపల్లి నాగేశ్వర,రెడ్డెంపల్లి నాగసుబ్బయ్య, కుళ్లాయప్ప, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం



బద్వేల్ అర్బన్ డిసెంబర్ 15 ప్రభాతవార్త :

బద్వేల్ పట్టణంలోని సుందరయ్య కాలనీలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని ఈ వైద్య శిబిరాన్ని సుందరయ్య కాలనీ ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. ఈరోజు ఉదయం సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్స్ డాక్టర్ సుమన్ కోట డాక్టర్ వైవి సరస్వతి డాక్టర్ ఎస్ పవిత్ర డాక్టర్ అరుణ్జిత్ షాజీ డాక్టర్ వీరనాద్ రెడ్డిల ఆధ్వర్యంలో 5 విభాగాలుగా చూడడం జరిగింది. చిన్నపిల్లలకు, స్త్రీలకు సంబంధించి దాదాపు 200 మంది వచ్చి చూపించుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ సుందరయ్య కాలనీలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటుచేసి పేదలకు ఉచితంగా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అన్ని టెస్టులు చేసి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు వైద్య శిబిరాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరానికి విచ్చేసినటువంటి సంజీవిని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్స్‌కు, అక్కడ పనిచేస్తున్నటువంటి స్టాఫ్‌కు డివైఎఫ్ఐ యువజన సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ రూరల్ కార్యదర్శి యు బాల గురయ్యా పట్టణ మహిళా కో కన్వీనర్ ఎస్కే ఫాతిమా సాయి లక్ష్మి పట్టణ ఉపాధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపాలి

పీలేరు డిసెంబర్ 15 ప్రభాతవార్త ః

రైతులు రసాయన వ్యవసాయం వైపు చూడకుండా ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని జూనియర్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డి.పవన్ రైతులకు సూచించారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ ఆదేశాల మేరకు ఆదివారం చింతలవారిపల్లి గ్రామంలో మహమ్మద్ అలీ మామిడి రైతుకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సామూహికంగా తయారు చేసిన ఘన, ద్రవ జీవామృతం తయారీ కార్యక్రమంకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రకృతి వ్యవసాయంలో పండిన పంటలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుబ్బరామయ్య, హేమలత, పెద్ద రెడ్డయ్య, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.





## ఉచిత వైద్యశిబిరం

కేవి.పల్లె, డిసెంబరు 15 ప్రభాతవార్తః

మండలంలోని తీతవగుంటపల్లె పంచాయతీ కుమ్మరపల్లె వద్దాశ్రమంలో శ్రీనివాస చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా 70 మందికి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు రవీంద్రనాదరెడ్డి, సభ్యులు బ్రహ్మారెడ్డి, వైద్యులు జిలానీ, తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో పర్యటించిన కౌన్సిలర్

ప్రొద్దుటూరు డిసెంబర్ 15 ప్రభాతవార్త



నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ 13 వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ భాషా ఆదివారం తన సొంత వార్డులో పర్యటించి సమస్యలపై ఆరా తీశారు. అర్చన థియేటర్ మేదర్ వీధి పరిసర ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఎన్నికల ముందు ఈ ప్రాంతంలో నూతనంగా రెండు వేయించడం వలన ఇక్కడ వాట్సాప్ డీలర్ సమస్య లేదని ప్రజలు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు అలాగే ఆ వీధిలో నుంచి అప్రోచ్ రోడ్డు వేయించాలని ప్రజలు కోరినట్లు ఆయన తెలిపారు వార్డులోని సమస్యలన్నీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు వార్డులో ఏ సమస్య ఉన్న తనకు వెంటనే తెలియజేయాలని అలాంటి సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని ఆయన భరోసా నిచ్చారు.

## పొట్టి శ్రీరాములుకు నివాళులు



దువ్వూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేష్ అవతరణ కోసం అమరజీవి అయిన పొట్టి శ్రీరాములు వర్ధంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక పాఠశాల వద్ద ఉన్న ఆయన విగ్రహానికి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి రాష్ట్రాన్ని సాధించారని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్ర, చంద్ర, మహేంద్ర, రాము, శివయ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి ఎన్నికల్లో ఓటర్లు ఏకపక్షమే

రైల్వేకోడూరు డిసెంబర్ 15 ప్రభాత వార్త:



శనివారం జరిగిన సాగునీటి ఎన్నికలలో ఓటర్లు ఏకపక్షంగా ఎన్నుకున్నారని కూడా చైర్మన్ ముక్క రూపనంద రెడ్డి అన్నారు. ఆదివారం రాఘవరాజుపురం టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సాగునీటి ఎన్నికలలో ఎంపికైన అభ్యర్థులు ముక్క రూపనంద రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఎప్పటికీ ఎన్నికలలో అధికార పార్టీని ఎంచుకుంటుందని అందుకు నిదర్శనమే సాగునీటి ఎన్నికల ఫలితాలు అని ఆయన అన్నారు. చరిత్రలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేపట్టలేదని జెమిలి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా చంద్రబాబు నాయుడుని ఎన్నుకుంటారన్నారు. అనంతరం రైల్వే కోడూరు మండలంలోని మాధవరం పోడు, సెట్టిగుంట, అనంతరాజుపేట తదితర ప్రాంతాలలో సాగునీటి ఎన్నికలలో ఎంపికైన నాయకులు కంచిరాజు రామరాజు, మాజీ సర్పంచి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ రాజు రవికుమార్ రాజు, మంగంపేట నాయకులు రమణారెడ్డి, గడికోట సుబ్బరాయుడు, మురళి, కూటమి ప్రభుత్వానికి చెందిన తాతం చెట్టు నాగేంద్ర, పిసిఎన్ బ్రదర్స్, వెంకటరమణతో పాటు ఎన్నికైన వారు పాల్గొన్నారు.

## కాశిరెడ్డినాయన ఆరాధన మహోత్సవం

రాజుపాళెం,డిశంబరు15,ప్రభాతవవార్త.

మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలోని కా శిరెడ్డి నాయన ఆశ్రమంలో ఆదివారం స్వామివారి ఆ రాధనోత్సవం భక్తులు,లాయర్ భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఆరాధన మహోత్సవంనకు భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై పూజలు చేశారు.

## నూతన ఆలయంనకు శిధిలాల రాయితోనే పునాది పనులు

రాజుపాళెం, డిశంబరు 15, ప్రభాతవార్త



మండల పరిధిలోని వెల్లాల పుణ్య క్షేత్రంలోని శ్రీసంజీవరాయస్వామి ఆలయం పుణ:నిర్మాణ పనులు ప్రారంభం అయినవి, ఈ నిర్మాణంనకు రూ3.55 కోట్ల నిధులతో పనులు మొదలైనవి, పూర్వకాలం నాటి పురాతన ఆలయంను జీర్ణోద్ధరణలో బాగంగా పదికాలాపాటు పధిలంగా ఉండాల్సి స్వామివారి ఆలయం పుణ:నిర్మాణంలో పునాధికి శిధిలం చేసిన ఆలయం పాతరాళ్ళనే వాడి పూర్చడం చూసిన భక్తులు,ఆలయం ఎంతో గొప్పగా ఉండాలని భావించు పెద్దలు కొందరు ఆశ్చర్యంను వ్యక్త పరుస్తున్నారు. ఈవిషయమై దేవస్థానం ఇంజనీరు డిఇ. జనార్ధన్‌రావును వివరణ కోరగా పాతరాళ్ళను వాడవచ్చని అనటం విశేషం.ఇలా శిధిలమైన, దూలాలు, స్తంభాలు, గోడకు వాడిన పెద్ద బండరాళ్ళ ముక్కలను చిన,పెద్దఆకారం ఉన్న పాతరాళ్ళను వాడుటవలన ఆలయం పధిలంగా ఉంటుందాలేదా అని ప్రజలమధ్య చర్చనడుస్తున్నది. దేవాలయం నిర్మాణంనకు అంచనాలు తయారు చేసినప్పుడు పునాధులకు నిధులు కేటాయింపులు ఉంటాయికదా,కొత్తరాయిని వాడివుంటే బాగుండునని, ఆలయం చిరకాలంగా పధిలంగా ఉండాలని పలువురు వారిఅభిప్రాయంను వ్యక్త పరుస్తున్నారు.ఇంత పెద్ద నిర్మాణ పనులు జరుగుతున్నన సమయంలో సంబందితశాఖ అధికారులు పనిప్రదేశంలో కనిపించక పోవటం విశేషం.

## పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం

పీలేరు డిసెంబర్ 15 ప్రభాతవార్త ః



అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ అని మండల విద్యాశాఖ అధికారి వై. లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఆదివారం పొట్టి శ్రీరాములు వర్ధంతి (ఆత్మా ర్పణ దినోత్సవం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంఈఓ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసిన మహనీయుడిని, తెలుగు రాష్ట్ర అవతరణకు ఆయన ఆధ్యుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివారెడ్డి, అక్రంబాష, క్రిష్ణమూర్తి, సుధాకర, శ్రీరాములు, సిఆర్పిలు మురళీధర్ రాజు, అశోక్, నాగరాజ, కార్యాలయ మెసెంజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 20 కుటుంబాలు బీజేపీలో చేరిక

గోపవరం, డిసెంబర్ 15 ప్రభాతవార్త



పెద్ద గోపవరంలో బిజెపి కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు బిజెపిలో చేరాయి. రజక కులస్తుల నాయకుడు రాజగోపాల్ అలియాస్ వేణుగోపాల్, 20 కుటుంబాలు స్వచ్ఛందంగా ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చూసి బిజెపిలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తిప్పలూరి రామ సుబ్బారెడ్డి పలువురికి కండువా వేసి పార్టీలోనికి ఆహ్వానించారు. అనంతరం రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ దేశం సర్వతో ముఖాభివృద్ధి చెందుటకు నరేంద్ర మోడీ గారి కృషి అనిర్వ చనీయమని చెప్పాడు. ఈ కార్యక్రమంలో బిజెపి కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి పేరయ్య, నియోజకవర్గ బిజెపి నాయకుడు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి వేడుకలు

కడప కలెక్టరేట్ డిసెంబర్ 15 ప్రభాతవార్త



కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కడపలో ఆదివారం పొట్టి శ్రీరాములు 77వ వర్ధంతి, సర్దార్ వల్లభభాయ్ పటేల్ 74వ వర్ధంతి సందర్భంగా వీరి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బండి జకరయ్య, గౌస్ పీర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు భారత స్వాతంత్ర్య పోరాటంలో అగ్రశ్రేణి త్యాగజీవని తెలుగు ప్రజల కోసం ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధనకై ఆయన చేసిన నిరాహార దీక్ష దేశ చరిత్రలో మరువలేనిదన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశం సమైక్యతకు మార్గదర్శకుడని ఇండియా యొక్క ఐరన్ మ్యాన్ అని పిలిచే పటేల్ స్వాతంత్రం తర్వాత దేశంలోని 562 స్వతంత్ర సంస్థానాలను ఒకే త్రాటిలో భారతదేశంలో విలీనం చేశారన్నారు సర్దార్ వల్లభాయ్ పటేల్ దృఢనిశ్చయంతో భారత్ ఏకతా సాధంగా మరిందన్నారు. కార్యక్రమంలో శ్యామలమ్మ, గంగయ్య, సంజయ్ కాంత, నాగరత్న గౌడ్, సిద్దిఖీ, మోషే పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ

యర్రగుంట్ల డిసెంబర్ 15 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో చలికాలం దృష్టిలో ఉంచుకొని రాత్రి వీధుల్లో రోడ్లపైన రైల్వేగేట్ దగ్గర, దర్గా ఆవరణం ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్ ప్రధాన కూడలి క్రాస్ రోడ్డు వద్ద నిద్రిస్తున్న యాచకులకు, నిరాశ్రయులకు, అభాగ్యులకు మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేశారు. దుప్పట్లను ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ట్రస్ట్ చైర్మన్ జూటురు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దాతల సహకారంతో నాణ్యమైన దుప్పట్లు 30 మందికి పంపిణీ చెయ్యగలిగాము అన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు విల్సన్, సునీల్, చరణ్, సునీల్ పాల్గొన్నారు.

## పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా నివాళులు

మైదుకూరు,డిసెంబర్ 15, ప్రభాతవార్త:



అమర జీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్టియు నాయకులు,1982.83 పాఠశాల పూర్వ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు, ఎన్‌సిసి, స్కౌట్ విద్యార్థులు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి మైదుకూరు మాజీ ఎంపీపీ ధనపాల జగన్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు వారికి ఒక ప్రత్యేక రాష్ట్రం వుండాలని దాదాపు రెండు నెలల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరులయ్యారని, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడుయ్యాడన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రామమోహన్, ఎస్‌టియు నాయకులు, సుబ్బయ్య, సురేష్, మునెయ్య, సూర్యనారాయణరెడ్డి, ఆనందరావు, రవింద్రారెడ్డి, అబుదాలి పూర్వ విద్యార్థులు శీలం వెంకటరాముడు, రవిప్రకాష్, విశ్వం విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్లు, ఎన్‌సిసి, స్కౌట్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాశినాయన 29వ ఆరాధన మహోత్సవములు

ప్రొద్దుటూరు డిసెంబర్ 15 ప్రభాతవార్త



ఎర్రగుంట్ల మండలం మాలపాడు వెంకటాపురం గ్రామంలో 25 సంవత్సరముల నాటి పురాతన కాశినాయన ఆలయాన్ని కట్టమీద రాములమ్మ కుమార్తె కల్లూరు భాగ్యమ్మ కుమారుడు కల్లూరు వినోద్ కుమార్‌రెడ్డి సతీమణి వర్ష ల ఆధ్వర్యంలో సుమారు 15 లక్షల రూపాయలతో ఆధునికరించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయానికి కావలసిన ఆధునిక వసతులైన గ్రానైట్ ఫ్లోరింగ్ లైటింగ్ భద్రత కోసం ఐరన్ ఫినిషింగ్ తోపాటు ఆలయానికి రంగులు వేశారు ఈ సందర్భంగా ఆదివారం వేద పండితులతో హోమాలు సత్యనారాయణ వ్రతం మరియు విశేష పూజలు నిర్వహించి కాశినాయన ఆరాధన ఉత్సవాలలో భాగంగా ఆధునికరించిన ఆలయాన్ని ప్రారంభించారు. ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా సుమారు వెయ్యి మందికి అన్న ప్రసాదం భావించారు ఈ సందర్భంగా వెంకటాపురం గ్రామం వారిచే కోలాటం భజన కార్యక్రమంలో నిర్వహించినట్లు తెలిపారు.

## 44వ ఉచిత వైద్య శిబిరం

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త :



ప్రతి నెల మూడవ ఆదివారం నాడు ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న లక్ష్య కార్డియాక్ మరియు కంటి ఆసుపత్రి నందు పేద ప్రజల కోసం ఉచిత కంటి, గుండె జబ్బుల వైద్య శిబిరం నిర్వహిస్తామని డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి,డాక్టర్ హరిత తెలిపారు. ఆదివారం నాడు 44 వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి 44మంది రోగులను ఉచితంగా పరీక్షించి వీరిలో 23 మందికి ఉచితంగా ఇసిజి మరియు 8 మందికి ఉచితంగా గుండె స్కానింగ్ చేసి రోగులకు తగు చికిత్స, సూచనలు అందించారు. డాక్టర్ హరిత 30 మంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి,వారికి తగు చికిత్స, సూచనలు అందించారు.

## అరుంధతి నగర్‌లో పర్యటించిన హెల్త్ ఆఫీసర్

కడప కార్పొరేషన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:



కడప నగరంలోని అరుంధతినగర్‌లో మౌలిక వసతులను ఏర్పాట్లు చేస్తామని, చెత్తను తరలిస్తామని, పరిసరాలు శుభ్రంగా ఉంచుతామని కడప నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం ఉదయం కడప నగరంలోని అరుంధతి నగర్‌లో మున్సిపల్ యూనియన్ నాయకులతో కలిసి హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ పర్యటించారు. పారిశుద్ధ్య కార్మికులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నీటి సమస్య లేకుండా చూస్తామని చెప్పారు.

# అమర జీవి పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మనీయం



బద్వేలు అర్బన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త

అమరజీవి పొట్టి శ్రీరాములు 72,వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే.వి సుబ్బారావు సెక్రటరీ కొలిశెట్టి నాగ రాజా, గౌరవ అధ్యక్షులు పి.వి.ఎన్ ప్రసాద్, ఆవోప అధ్యక్షులు నూకల రెడ్డయ్య సెక్రటరీ సి.వి నాగేశ్వరరావు మహిళా మండల్ స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి మాజీ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి సెక్రటరీ గంగిశెట్టి ధన లక్ష్మి, మెడికల్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల రాధాకృష్ణమూర్తి, మాలెపాటి సుధాకర్, కందుకూరి పిరయ్య, కుప్పం సుధాకర్, వాసవి క్లబ్ అధ్యక్షులు మేధాహశ్ భార్గవ్ సెక్రటరీ పేసల సుధాకర్ వనితా క్లబ్ అధ్యక్షురాలు అకిశెట్టి జ్యోతిర్మయి, సెక్రటరీ పబ్బతి శ్రీదేవి, అవోప మహిళా విభాగ్ అధ్యక్షరాలు సముద్రాల మాధవి లత సెక్రటరీ పెసల శ్రీవాణి, మరియు వస్త్ర దుకాణాలు, కిరాణా మర్చంట్ తో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు వ్యాపారస్తుల ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే.వీ సుబ్బారావు సీనియర్ న్యాయవాది మరియు గౌరవ అధ్యక్షులు పి.వి.ఎన్ ప్రసాద్ తోపాటు పలువురు మాట్లాడుతూ మనం ఒక్క పూట టిఫిన్ తినకపోతేనే తట్టుకోలేమని కానీ ఆనాడు పొట్టి శ్రీరాములు రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశారన్నారు, ఒక గొప్ప సంకల్పంతో రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసి భాషాప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణాలు అర్పించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు, అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలను ప్రశంసించి కొనియాడారు. భాష ప్రయుక్త రాష్ట్రాలకు ప్రాణత్యాగంతోనే నాంది పలికిందన్నారు. నేటి యువత అమరజీవి పొట్టి శ్రీరాములను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడిచి వారికి ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం పలువురు ప్రజలకు పాయసం, వడలు, వాటర్ ప్యాకెట్లు వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు

# ఘనంగా దత్త జయంతి వేడుకలు







బద్వేల్, డిసెంబర్ 15, ప్రభాత వార్త :

మండలంలోని అనఘాదేవి సమేత దత్తాత్రయ దేవాలయంలో దత్త జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు టి. లక్ష్మీనరసమ్మ కుటుంభ సమేతంగా మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు వేకువ జామునే లేచి ఆలయానికి చేరుకొని స్వామి వారికి అభిషేకాలు, చేశారు. అనంతరం దత్తవ్రతము చేశారు. అనంతరం గ్రామోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. అనంతరం అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని ధర్శించుకోవడం జరిగింది.

## భక్తులతో కిటకిటలాడిన వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం



బ్రహ్మంగారి మఠం, డిసెంబర్ 15 ప్రభాత వార్త :

భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞాన సృష్టికర్త జగద్గురు శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి మఠం ఆదివారం నాడు భక్తులతో కిటకిటలాడింది. అవధూత శ్రీ కాశిరెడ్డి నాయన ఆరాధన గురుపూజ మహోత్సవం పురస్కరించుకొని అక్కడ కాశిరెడ్డి నాయనను దర్శించుకుని వచ్చిన భక్తులు బ్రహ్మంగారి మఠం రావడంతో భక్తుల తాకిడి ఎక్కువైంది. బ్రహ్మంగారి దర్శనానికి వచ్చిన భక్తులకు పిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆదేశాల మేరకు మఠం యాజమాన్యం వారు తమ సిబ్బందితో తగు వసతులు కల్పించారు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తగు చర్యల ను సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ తమ సిబ్బందితో బందోబస్తు చేశారు. భక్తులు స్వామి వారిని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రాకతో చిరు వ్యాపారులకు కూడా వ్యాపారాలు చేసుకున్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి వేడుకలు



కడప కలెక్టరేట్ డిసెంబర్ 15 ప్రభాతవార్త

కడప డిసిసి బ్యాంక్ లిమిటెడ్ కార్యాలయంలో డిప్యూటీ రిజిస్టర్ గుర్రప్ప ఆధ్వర్యంలో డిసిసి బ్యాంకు సిబ్బంది ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘము సిబ్బంది ఆదివారం పొట్టి శ్రీరాములు 77వ వర్ధంతి మరియు సర్దార్ వల్లభభాయ్ పటేల్ 74వ వర్ధంతి సందర్భంగా వీరి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా డిసిసి బ్యాంక్ లిమిటెడ్ డిప్యూటీ రిజిస్టర్ గుర్రప్ప మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు భారత స్వాతంత్ర్య పోరాటంలో అగ్రశ్రేణి త్యాగజీవని తెలుగు ప్రజల కోసం ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధనకై ఆయన చేసిన నిరాహార దీక్ష దేశ చరిత్రలో మరువలేనిదని 58 రోజులపాటు అన్నం తినకుండా నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన ఆయన త్యాగం ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం1953 సంవత్సరంలో ఏర్పడిందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత తొలి హోం మంత్రిగా బాధ్యతలను తీసుకొని భారతదేశ సమైక్యతకు మార్గదర్శకుడని ఇండియా యొక్క ఐరన్ మ్యాన్ అని పిలిచే పటేల్ స్వాతంత్రం తర్వాత దేశంలోని స్వతంత్ర సంస్థానాలను ఒకే త్రాటిలోకి తీసుకొచ్చి భారతదేశంలో విలీనం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంక్ కడప మేనేజర్ చంద్రశేఖర్ ఆంజనేయ రెడ్డి బాలాజీ సిబ్బంది పాల్గొన్నారు.

## గీతాంజలి క్రికెట్ ప్రీమియం లీగ్ పోటీలు

రాజంపేట అర్బన్, డిసెంబర్ 15 ప్రభాత వార్త :

గీతాంజలి ప్రీమియర్ లీగ్ సీజన్ 3 పోటీలను టిడిపి రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ సువాసి బాలసుబ్రమణ్యం ఆదివారం ప్రారంభించారు ఉటుకూరు చెరువు ఈ క్రికెట్ పోటీలు ఘనంగా ప్రారంభం అయ్యాయి.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాజంపేట అసెంబ్లీ నియోజక ఇన్చార్జి సుగవాసి సుబ్రమణ్యం ను గ్రామానికి చెందిన యువకులు..పెద్దలు..మహిళలు సన్మానించారు. టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు గీతాంజలి కాలేజీ యాజమాన్యం, వెంకట రాజంపేట గ్రామ వాసులైన సంభవు వెంకట రమణ కుమారుడు సంబావు విన య్ మొదటి బహుమతిగా 50000, ద్వితీయ బహుమతిగా 30000 అంద చేయ నున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలతో పాటు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, ఉటు కూరు చెరువు సంగం అధ్యక్షులు నామ హరినాథ్, ఉపాధ్యక్షులు సుబ్బారాయుడు, నాగా సుధాకర్ రెడ్డి, నరసింహ ,సర్పంచ్ లక్ష్మీ నరసయ్య, సుధాకర్, సంజీవ రావు, కొండయ్య నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, నాగినేని నాగేశ్వర్, వెంకట రమణ, మేకా నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## ఫుడ్ టెక్నాలజీ కోర్స్‌తో

# మెరుగైన ఉపాధి అవకాశాలు

పీలేరు డిసెంబర్ 15 ప్రభాతవార్త :



ఫుడ్ టెక్నాలజీ కోర్స్‌తో విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఇంజనీరింగ్ కళాశాల కలికిరి ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు తెలిపారు జేఎన్టీయూఏ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కలికిరిలో ఫుడ్ టెక్నాలజీ విభాగం 2018 లో స్థాపించబడింది .బీటెక్ లో ఫుడ్ టెక్నాలజీలో ఉన్నతమైన అవకాశాలు ఉన్నాయని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు మరియు ఫుడ్ టెక్నాలజీ విభాగ అధిపతి డాక్టర్ ఎన్ విజయలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫుడ్ టెక్నాలజీ కోర్సులో చేరేందుకు ఇంటర్మీడియట్ లో ఎంపీసీ, బైపిసి విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఈ ఏ పి సెట్ రాసిన విద్యార్థులు ఎంపీసీ అయితే ఫార్మసీ కౌన్సిలింగ్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఇప్పటికే ఎంపీసీ కౌన్సిలింగ్ పూర్తికాగా బిపిసి కౌన్సిలింగ్ త్వరలో మొదలుకానున్నాయని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . జేఎన్టీయూఏ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫుడ్ టెక్నాలజీ విభాగంలో మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ సహాయంతో ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ లు స్థాపించారని, ఈ ల్యాబ్ ద్వారా పరిసర ప్రాంతాల్లో ఉన్న ఫుడ్ ఇండస్ట్రీస్ లో తయారు చేసే ఆహార పదార్థాల నాణ్యతను ఇక్కడ పరిశీలించవచ్చు అని ఇప్పటికే ఎన్నో పరికరాలను కొనుగోలు చేశారని ఇందులో హెచ్ ఏ ఎల్ సి జి సి, ఆర్ టి పి సి ఆర్ మొదలైన ఆధునిక పరికరాలు ల్యాబ్ నందు అందుబాటులో కలవని తెలిపారు. ఇటువంటి అరుదైన పరికరాలు ప్రతిష్టాత్మకమైన ఐఐటి, ఎన్ ఐ టి కళాశాలలో మాత్రమే ఉంటాయని ఫుడ్ టెక్నాలజీ కోర్స్ అభ్యసించిన వారికి ఆహార అనుబంధ రంగాలలో అపార అవకాశాలు ఉన్నాయని, వీటిలో ఫుడ్ ప్రాసెస్ ఇంజనీర్ క్వాలిటీ కంట్రోల్ అనలిస్ట్ ఫుడ్ సైంటిస్ట్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కెమిస్ట్, ఫుడ్ మైక్రో బయాలజిస్ట్ ,ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్, డైటీషియన్ న్యూట్రీషనిస్ట్ ప్రభుత్వ, ప్రైవేటు రంగ ఉద్యోగాలు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఫుడ్ టెక్నాలజీస్టులకు డిమాండ్ పెరుగుతోందని, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ కోఆపరేషన్ వంటి ప్రభుత్వ సంస్థలు అద్భుతమైన ఉద్యోగ అవకాశాలను అందిస్తున్నాయని, ఫుడ్ ప్రాసెసర్లు మరియు ఫుడ్ ప్యాకేజింగ్ కంపెనీలలో ప్రైవేట్ రంగ పాత్రలు వైవిధ్యమైన వని తెలిపారు మనదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఈ కోర్సులు చదివి ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలని విద్యార్థులను కోరారు.

## పల్లె పల్లెనా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



బ్రహ్మంగారి మఠం, డిసెంబర్ 15 ప్రభాత వార్త :

బ్రహ్మంగారిమఠం మండలం లోని మల్లేపల్లి పంచాయితీ ఎద్దులాయపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు తెలుగుదేశం సీనియర్ మండల నాయకుడు ముడమాల పోలిరెడ్డి, శ్రీయపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రియతమ నాయకుడు పుట్ట సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పల్లె పల్లెనా నిర్వహించడం జరుగుతుందని 100 టీడీపీ సభ్యత్వాలు టీడీపీ కార్యకర్తలు మరియు మహిళలు కూడా ముందుకు వచ్చి టీడీపీ సభ్యత్వం తీసుకున్నాంన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బోలా శ్రీనివాసులు, పెంచల్ రెడ్డి బాలకృష్ణ, ఆదినారాయణ, గంప నాగరాజు, మల్లె శ్రీనివాసులు, టిడిపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## అన్నదానం మహాపుణ్యకార్యం

చిట్వేలి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:

కుటుంబ విశేష దినాలలో పేదలకు అన్నదానం చేసి ఆకలి తీర్చడం మహాపుణ్యకార్యమని చిట్వేలి గ్రామ ఉప సర్పంచ్, చిట్వేలి మానవతా శాఖ గౌరవ డైరెక్టర్ చౌడవరం ఉమామహేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం బిజెపి ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకేపాటి వెంకటరెడ్డి తల్లి తిరుమలమ్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగా శివాలయం దగ్గర మానవత శాఖ ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో అధ్యక్షులు కుంభగిరి మునిరావు, హరి పాల్గొన్నారు.



## పొట్టి శ్రీరాములుని గౌరవించుకోవడం మనందరి బాధ్యత

రాయచోటి, డిసెంబర్ 15 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.వి ద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ.యం.వెంకటాద్రి. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివని, వారి ఆశయాలను, సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ .శ్రీనివాసులు , రిజర్వ్ ఇన్స్పెక్టర్ .పెద్దయ్య , ఇతర పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి, పుష్పాలు సమర్పించి, మౌనం పాటించి, నివాళులు అర్పించారు.

## మహాకవి సమ్మేళనంలో జింకాకు సన్మానం



ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:

రాయలసీమ సాంస్కృతిక వేదిక పక్షాన ఆదివారం ఉదయం పదిగంటలకు అనంతపురంలో నిర్వహించిన మహాకవి సమ్మేళనంలో రాయలసీమ మహా ప్రముఖులు శీర్షిక మా సీమ రాజగోపాల్ రెడ్డి ని గురించి కవిత చదివి అనంతరం సన్మాన పొందారు. ఈ కవి సమ్మేళనంలో140 మంది కవులు పాల్గొన్నారు. డాక్టర్ అప్పిరెడ్డి హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు శాంతి నారాయణ, బండి నారాయణస్వామి, చిదంబ రెడ్డి, రాయలసీమ ఉద్యమవేత్త దశరథ రామిరెడ్డి కవులను సత్కరించారు.

## పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం




సంబేపల్లి డిసెంబర్ 15 తర్వాత వార్త

తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి, గొప్పతనానికి ప్రతీక అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమరజీవి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలువేసి ఆయన గొప్పదనాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తెలుగువాడి గొప్పతనాన్ని చాటి చెప్పిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని అన్నారు. రాష్ట్రంలో అంటరానితనం నిర్మూలన గావించేందుకు ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఆయన ఆంధ్రుల చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న బులుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహారదీక్ష ప్రారంభించారన్నారు. 58 రోజులపాటు సాగిన ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగా డిసెంబర్ 15న తన ఆశయ సాధనలో ప్రాణాలర్పించి అమరజీవి అయ్యాడన్నారు. ఆయన ఆత్మార్పణ ఫలితంగానే 1953 నవంబరు 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటయ్యిందన్నారు. అందుకే ఆయన వర్ధంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆత్మార్పణ దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. తెలుగువాళ్లందరినీ ఒక్క తాటిపైకి తెచ్చిన ఆయన ప్రతి తెలుగువాడి గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించారన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఆఫీసర్ మార్ల ఓబుల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు రవిశంకర్, పూజారి రామయ్య, శంకరయ్య, పఠాన్ మహబూబ్ బాషా విద్యార్థులు పాల్గొన్నారు.

## లోమడ చిన్నగంగిరెడ్డిని పరామర్శించిన మంత్రి



చక్రాయపేట, డిసెంబర్ 15: ప్రభాతవార్త

మండలంలోని, సిద్ధారెడ్డిగారిపల్లెలో మంత్రి గారి మేనమామ లోమడ చిన్న గింగిరెడ్డి అనారోగ్యానికి గురి కావడంతో ఆదివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చక్రాయపేటకు వచ్చి చిన్న గంగిరెడ్డిని పరామర్శించారు ఈ సందర్భంగా మంత్రిగారి అవ్వ గారి ఊరు ఆయన చక్రాయపేట మండలంలోని ప్రజలు మంత్రివర్యులకు పూల మాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం పట్టివేత

పుల్లంపేట: డిసెంబర్ 15( ప్రభాతవార్త)

పుల్లంపేట మండలం అనంతసముద్రం పంచాయతీ బోటు మీద పల్లి పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఎర్రచందనం దుంగలనుకడప కుచెందిన అధికారులు పట్టుకున్నట్లు సమాచారం. ఈ దొంగలతో పాటు ఐదు మందివ్యక్తులు కూడా అదుపులోకి తీసుకున్నట్లు కూడా తెలుస్తోంది. సుమారు 15 ఎర్రచందనం దుంగలు బోటు మీద పల్లె సమీపంలో ప్రభుత్వ భూముల్లో దాచి పెట్టి ఉండగా కడపకు చెందిన అధికారులు దాడులు చేసి స్వాధీనం చేసుకున్నట్లు కూడా ఆ ప్రాంత వాసుల ద్వారా అనుకుంటున్నారు. ఈ దుంగలను కొనే వ్యక్తి ,అమ్మే వ్యక్తులను పుల్లంపేటకు రండి డబ్బులు ఇస్తామని చెప్పడంతో వారు పుల్లంపేటకు రావడం జరిగినట్లు తెలుస్తోంది. అప్పటికే పోలీసుల అదుపులో కొనుక్కునే వ్యక్తి ఉండడంతో డబ్బులు కోసం వచ్చిన వారిని కూడా పట్టుకోవడం జరిగిందనేది సమాచారం. దీంతో అందరినీ పట్టుకొని దుంగలను కూడా స్వాధీనం చేసుకోవడం జరిగిం దని ఆ ప్రాంత వాసులు అనుకుంటున్నారు. దొరికిన వారిలో ఒక విద్యార్థి కూడా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విషయమై పుల్లంపేట ఎస్ఐ గౌడును ఆదివారంప్రభాతవార్త వివరణ కోరగా ఎర్రచందనం పట్టుకున్నది వాస్తవమేనని ప్రెస్ మీట్ పెట్టి తెలియజేస్తామని వివరించారు.

## ఉద్యమ పోస్టర్స్ ఆవిష్కరణ

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 15 ప్రభాత వార్త :

పెన్నా నగర్లోని, ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమాత్ ఇస్లామీ హింద్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, కార్యదర్శి గౌస్ మొహిద్దీన్, ఎస్ఐఓ జాతీయ అధ్యక్షులు బ్రదర్ అబ్దుల్ హాఫీజ్, ఎంపీజే రాష్ట్ర కార్యదర్శి సలీం, పోస్టర్స్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, యంపీజే భావాలకు దగ్గరగా ఉండే వ్యక్తులు, స్త్రీలు ,పురుషులు శాంతి స్థాపన కోసం యంపీజే సంస్థలో చేరవచ్చునని దేశ నిర్మాణానికి, సమాజ నిర్మాణానికి పటిష్టమైన సూత్రాలు రూపొందించడం, న్యాయ వ్యవస్థను సరళంగాను వాటి బాధ్యతల పట్ల జాగృత పరచడం, రండి, సుందర సమాజ నిర్మాణం కోసం ఎంపీజేలో చేరండన్నారు.

## వైభవంగా సీతారాముల కల్యాణం



ఒంటిమిట్ట డిసెంబర్15 ప్రబాతవార్త:

స్థానిక కోదండరామాలయంలో సీతారాములకల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ప్రతి నెల పౌర్ణమి రోజున ఆలయంలో సీతారాములకల్యాణం నిర్వహిస్తారు. ఆందులో బాగంగా ఆదివారం స్వామివారికి కల్యాణం నిర్వహించారు. ముందుగా ఆలయం ఆర్చకులు శ్రవన్‌కుమార్, పవన్‌కుమార్‌లు ఉత్సవ మూర్తులకు ఆభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా ఆలంకరించి కాల్యాణ వేదిక పై ఆశీనులను చేశారు. సరిగ్గా 10గంటలకు ఉత్సవ మూర్తులపై జిలకరా బెల్లం ఆమర్చారు. తరువాత మాంగల్యదారణ కార్య క్రమం నిర్వహించారు. సీతారాముల కల్యాణాన్ని విక్షించేందుకు పలు ప్రాంతాలనుంచి భక్తులు విచ్చేశారు. భక్తులకు ఎలాంటి ఇ బ్బందులు కలుగకుండా టిటిడి ఆదికారులు తగిన ఏర్పట్లు చేశారు. ఈ కార్యక్ర మంలో టిటిడి ఆదికారులు, భక్తులు పాల్గోన్నారు.

## విద్యార్థులు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి



ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :

విద్యార్థులు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని యోగి వేమన యూనివర్సిటీ రిజిస్ట్రార్ పద్మ తెలిపారు. ఆదివారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ఆఫ్ యోగి వేమన యూనివర్సిటీ లో యోగి వేమన యూనివర్సిటీ అంతర్ కళాశాలల క్రీడా పోటీలు నిర్వహించారు. శనివారం, ఆదివారం నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, తగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించి విజేతలకు మొమెంటోలు, ట్రోఫీలు, సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రిజిస్టర్ పద్మ మాట్లాడుతూ విద్యార్థులు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు వుంటుందన్నారు. విద్యతో పాటూ క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడల వలన శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని వివరించారు. అనంతరం వాలీబాల్ మెన్స్ విభాగంలో ఆర్సీపిఈ ప్రొద్దుటూరు, సిఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం కళాశాల కమలాపురం, ఉమెన్స్ విభాగంలో ఆర్సీపిఈ ప్రొద్దుటూరు, వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రొద్దుటూరు, తగ్ ఆఫ్ మెన్స్ విభాగంలో వైవియు కడప, వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కడప, ఉమెన్స్ విభాగంలో ఎస్కెఆర్ఆర్ అండ్ ఎస్కెఆర్ డిగ్రీ కళాశాల కడప, వైవియు కడప, కబడ్డీ పురుషుల విభాగంలో ఆర్సీపిఈ ప్రొద్దుటూరు, వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రొద్దుటూరు, ఉమెన్స్ విభాగంలో ఆర్సీపిఈ ప్రొద్దుటూరు, వైవియు కడప ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి, డీన్ కెవి రమణయ్య, పిఈటి రఘు రెడ్డి, రాజశేఖర్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి ఆలయానికి పోటెత్తిన భక్తులు

లక్కిరెడ్డిపల్లి : డిసెంబర్ 15 ప్రభాత వార్త



అనంతరం గంగమ్మ తల్లి ఆలయానికి ఆదివారం కావడంతో భక్తులు పోటెత్తారు. గంగమ్మ దేవతకు వేలాది మంది భక్తులు బోనాలు సమర్పించి, తలనీలాలు అర్పించారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజుల్లుతున్న శ్రీ శ్రీ అనంతపు గంగమ్మ దేవత ఆలయానికి భక్తులు తరలిరావడంతో క్యూలైన్‌లో అమ్మవారి దర్శనం కోసం భక్తులు వేచి ఉన్నారు. ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల వారే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు తరలి వచ్చారు. ఆలయ పూజారులు చెల్లి వంశీయులు భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పించే తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు చెల్లు వెంకట రమణ, రవి, రాజ, లక్ష్మయ్య, రఘురామయ్య, గంగయ్య, శ్రీనివాసులు, సుబ్బయ్య, ఆలయ సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, మార్కండేయ, తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

రాయచోటి, డిసెంబర్ 15 ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు తన ప్రాణాలను త్యాగం చేసిన రోజు (డిసెంబర్ 15) ను ఆత్మార్పణ దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా అన్నమయ్య జిల్లా కలెక్టరేట్లో జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ తదితర ఆశయాల కోసం జీవితాంతం కృషిచేసిన మహనీయుడన్నారు. ఇటువంటి మహనీయుల జీవితం నుండి స్ఫూర్తి పొంది యువత సన్మార్గంలో, దేశ భక్తితో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో నాగభూషణం, కలెక్టరేట్ సిబ్బంది, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అలరించిన నృత్య ప్రదర్శనలు

పులివెందుల, డిసెంబరు 15, ప్రభాతవార్త :

పులివెందుల లోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పట్టణానికి చెందిన శ్రీ లక్ష్మీ శ్రీనివాస జ్యువెలర్స్ యజమాని తలుపుల రామమోహన్ సౌజన్యంతో ధర్మవరానికి చెందిన నాట్య మయూరి, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, నంది అవార్డు గ్రహీత, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సాట్యాచార్యులు డా.ఆర్. మానస బృందం చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మూషికవాహన్ మోదకహస్త, అంటూ సాగే ఈ పాటతో మొదలై కొండలలో నెలకొన్న కోనేటి రాయడు వాడు, ఆయుధ పూజ, ఆ కుర్చీని మడత పెట్టి, రాధిక రాధిక రాధిక రాధిక... తదితెర పాటలకు కళాకారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం ఏఓ సుధాకర్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో నృత్య శిక్షకురాలు డా.ఆర్. మానస, మాస్టర్ చందు పరిపాలనా అధికారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

